## పేదవారికి సన్న బియ్యం అందించడం ప్రజా ప్రభుత్వ ధ్యేయం



16లో.. మంత్రి కొండ సురేఖ




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 13, ఏప్రిల్ 2025 16 పేజీలు




# పల్లాపై కడియం ఫైర్..

**కుంట భూమి కబ్జాచేసినా గులాంగిరి చేస్తా.. లేకపోతే నువ్వుచేస్తావా..!?**

**కుక్క ఏదైనా కుక్కే కదా..!**

**పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతికహక్కు బీఆర్ఎస్‌కు లేదు**

**అనుచిత పోస్టులు పెట్టేవారిని ఎవరినీ వదలను**

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : పదే పదే పార్టీ ఫిరాయింపులు, భూముల కబ్జాల విషయమై సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టిస్తున్నాడని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆగ్రహం వ్యక్తంచేశారు. శనివారం జనగామ జిల్లాకేంద్రంలోని ఎన్ఎంఆర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోపణలు, విమర్శలను ఈసందర్భంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. పదే పదే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని అంటున్నాడని, ప్రస్తుతం పార్టీ ఫిరాయింపుల విషయం కోర్టులో ఉందని, సుప్రీంకోర్టు తీర్పుకు కట్టుబడి ఉంటానని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 36మంది ఎమ్మెల్యేలు పార్టీ మారి బీఆర్ఎస్‌లో చేరారని ఈవిషయం పల్లాకు తెలియదా అని ప్రశ్నించారు.

2 లో..





# ఇచ్చిన హామీలను విడతల వారిగా అమలు చేస్తున్నాం

**రూ. 33 కోట్ల రోడ్ల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు**

**పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి ధనసరి సీతక్క**

**ములుగు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :**

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు తాను ములుగు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను విడతల వారీగా అమలు చేస్తున్నామని, రాష్ట్రంలోని పేద ప్రజల అభిప్రాయం మేరకే ప్రజా ప్రభుత్వం పలు పథకాలనుప్రవేశపెడుతున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలిసి మండలంలోని జంగాలపల్లి గ్రామం నుండి జగ్గన్న గూడెం గ్రామం వరకు 33 కోట్ల రూపాయలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా రాయిని గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అనేక సంవత్సరాలుగా లోతట్టు ఏజెన్సీ గ్రామాల ప్రజలు రోడ్డు సౌకర్యం కల్పించాలని పాలకులకు మొరపెట్టుకున్నప్పటికీ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, గ్రామాలలో రోడ్లు పనులే..

2 లో..

# వనజీవి రామయ్యతో నర్సంపేటకు అనుబంధం



**నర్సంపేట, ప్రభాతవార్త :**

పద్మశ్రీ అవార్డు గ్రహీత స్వర్గీయ వనజీవి రామయ్యకు నర్సంపేటతో అనుబంధం పెనవేసుకొని ఉంది. 2017 అప్పటి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరిత హారం కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛంద సంస్థలు జన విజ్ఞాన వేదిక లయన్స్‌క్లబ్‌ల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్న తరుణంలో వనజీవి రామయ్య నర్సంపేటకు వచ్చి ప్రభుత్వ ఆసుపత్రి, డిగ్రీ కళాశాల, ఉదయశ్రీపాఠశాల, అంబేద్కర్ సెంటర్‌లలో మొక్కలు నాటారు. రెండోసారి 2019 ఆగస్టు నెలలో వనప్రేమి అవార్డు గ్రహీత గోపరామస్వామి పుట్టిన రోజును పురస్కరించుకొని భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పట్టణంలోని మల్లంపెల్లి రోడ్డులో గల శాంతివనంలో రామయ్య దంపతులు..

16లో..

2 లో..



# చినుకు పడితే చిత్తడే

**అండర్‌బ్రిడ్జిలో నిలిచిన నీరు**

**మరమ్మతు పనుల్లో నాణ్యతాలోపం**

**రోడ్డుపైకి చేరుతున్న నీరు**

**ఇబ్బందులు పడుతున్న వాహనదారులు**

**మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:**

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మహబూబాబాద్‌లో నిర్మించిన మూడవ రైల్వేలైన్ పనుల్లో నాణ్యతా లోపంతో నీరు రోడ్డుపైకి చేరడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుంది. వివరాల్లోకి వెళితె విజయవాడ నుండి సికింద్రాబాద్ వరకు మూడవ రైల్వే లైన్ నిర్మాణంలో భాగంగా మహబూబాబాద్‌లో ఇటీవల నిర్మించిన మూడవ రైల్వేలైన్ పనులు సరిగా నిర్వహించకపోవడంతో నీరు రోడ్డుపైకి చేరి చిన్నపాటి కుంటను తలపిస్తుంది. దీంతో వచ్చిపోయే వాహనదారులు నీళ్ల నుండి వెళ్లలేక వాహనాలు అదుపుతప్పి పడిపోవడం జరుగుతుంది.గతంలో రెండు రైల్వేలైన్‌లు ఉన్నప్పుడే ఎలాంటి ఇబ్బంది లేదని ఎప్పుడు వచ్చిన నీరు అప్పుడే డ్రైనేజి ద్వారా బయటకు వెళ్లేది.

# పల్లా పై కడియం ఫైర్..



మొదటిపేజీ తరువాయి

వేరేపార్టీలో గెలుచిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కట్టబెట్టింది నిజం కాదా అన్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ పార్టీ అన్నారు. మీకు ఒకచట్టం వేరేవారికి మరొక చట్టమా, పార్టీ ఫిరాంపులపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి అసలు లేనేలేదన్నారు. కాగా, డాక్టర్ కడియం కావ్యకు బీ-ఫామ్ ఇచ్చి ఎన్నికల ఖర్చుకు నిధులు ఇచ్చామని అంటున్నారని, ఇది నిజమని నిరుపిస్తే తమ పదవులకు రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. నిరూపించలేకపోతే నువ్వు రాజీనామా చేస్తావా అని సవాల్‌చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎనిమిదివందల కోట్లు కాదు కదా ఎనిమిది పైసలు కూడా తేలేదు అంటున్నారని, మళ్లీ మరుసటి రోజే ఇవన్నీ మేము గతంలోనే తేవాలని అనుకున్నాం కానీ కడియం శ్రీహరే అడ్డుకున్నాడని అంటున్నారని ఇంతకన్నా సిగ్గుచేటు మాటలు ఇంకా ఏమైనా ఉంటాయా అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎనిమిదివందలకోట్ల అభివృద్ధి పనుల వివరాలను మీడియా ముందు ఉంచానని, ఆ పనులకు సంబంధించిన జీవోలు అవి ఎప్పుడు వచ్చాయో తేదీలతో సహా ముందున్నాయన్నారు. దేవునూరు అటవీశాఖ నోటిఫికేషన్‌లో లేని పట్టా భూములను రైతులకు చెందాలని కలెక్టర్‌ను కోరానని తెలిపారు. దీంతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, కడియం శ్రీహరి అతడి కుటుంబ సభ్యులు దేవునూరు గుట్టలలో రెండువేల ఎకరాలను ఆక్రమించుకున్నాడని, మరొకరోజు బినామీ పేర్లతో యాబై ఎకరాలు పట్టా చేయించు కున్నాడని ఆరోపణలు చేయడం వారి సిగ్గుచేటు తనానికి నిదర్శనం అన్నారు. దీంతో దేవునూరు ఆటవీ భూములలో ఒక గుంట భూమి కబ్జాచేసినా..“ నా రాజకీయ జీవితంలో ఒక ఎకరం బినామీ పేరుతో పట్టా చేయించినట్లు నిరూపిస్తే నీ ఇంట్లో గులాం గిరి చేస్తా..” లేకపోతే నువ్వు నా ఇంట్లో గులాం గిరి చేయాలి” అంటూ సవాల్ చేశారు. ఈ సవాల్‌పై ఇంతవరకు కూడా స్పందించలేదని, తెలంగాణ చీము నెత్తురు ఉంటే నా సవాల్‌ను స్వీకరించాలని కడియం అన్నారు. అదీగాక బొచ్చు కుక్కను కాదు కాపలా కుక్కను అంటున్న పల్లా.. ఏదైనా కుక్క కుక్కే కదా అని విమర్శించారు. ఇప్పుడు ఈ బొచ్చు కుక్క కొన్ని పిచ్చికుక్కలను తయారు చేశాడని, ఆ పిచ్చికుక్కలతో సోషల్ మీడియాలో దుర్మార్గమైన పోస్టులు పెట్టిస్తున్నాడన్నారు. నా తల్లిపై పోస్టులు పెడుతున్నారని, మీకు తల్లి ఉంది కదా కన్నతల్లిపై కనీసం గౌరవం ఉండాలని ఆగ్రహం వ్యక్తంచేశారు. తనపై అనుచిత పోస్టులు పెట్టేవారిని ఎవరినీ కూడా వదిలిపెట్టనన్నారు. నేను ఒక్క రూపాయి కాంట్రాక్టు కేసీఆర్ వద్ద తీసుకున్నట్లు నిరూపించాలని, పల్లా నువ్వు అధికారాన్ని అడ్డంపెట్టుకొని అడ్డగోలుగా సంపాదించుకున్నావని, దమ్ముంటే అభివృద్ధిలో పోటీపడుదామని, నా ఎజెండా అంతా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చూస్తానని, ప్రజల ప్రేమనే నా ఆస్తి.. నేను నీలాగా హైదరాబాద్‌లో ఉంటూ గెస్ట్ లాగా వచ్చిపోను అని, ఇప్పటికైనా నిరూపించలేకపోతే నువ్వు ఒక వెధవని నిన్ను వదిలేస్తానని కడియం దుయ్యబట్టారు. సమావేశంలో పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడే

మొదటిపేజీ తరువాయి

కాని ఇప్పుడు దానికి భిన్నంగా చిన్నచిన్న చినుకులు పడితేనే ఇలా ఉంటే రాబోయే వర్షాకాలంలో పరిస్థితి మరీ దయానియంగా మరే అవకాశం ఉంటుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజి వేసే ముందే నీరు వెళ్తుందో లేదో చూసిన తర్వాతనే వేయాల్సి ఉండగా అవేమి పట్టించుకోకుండా ఇష్టానురీతిలో పనులు చేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అదేవిధంగా నీరు నిల్వ ఉండడంతో దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలు విపరీతంగా పెరిగి చుట్టుప్రక్కల నివసిస్తున్న వారికి తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు దీనిపై దృష్టి పెట్టి సరైన మరామత్తు పనులు చేసి నీరు నిల్వ ఉండకుండా చూడాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు. ఇట్టి విషయంపై మున్సిపల్ డిఈ ఉపేందర్ గతంలో మూడు సార్లు అండర్ బ్రిడ్జిలో నీటి నిల్వ లేకుండా చూడాలని, త్వరితగతిన మరామత్తు పనులు చేపట్టాలని రైల్వే అధికారులను కోరగా మరామత్తు పనులు చేపట్టలేదని తెలిపారు.

**సంబందిత అధికారి శ్రీనివాస్ వివరణ:**

మూడవ రైల్వేలైన్ నిర్మాణంలో భాగంగా ఇటీవల నిర్మించిన అండర్ బ్రిడ్జిలో నీరు నిల్వ లేకుండా డ్రైనేజి నుండి నీరు బయటకు పంపించి ప్రజాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు.




# సన్న బియ్యానికి సై

## -సర్కారు సన్నబియ్యంతో దిగొస్తున్న బియ్యం ధరలు
## -క్వింటాల్‌కు రూ.400నుండి600కు తగ్గుదల



మరిపెడ,ఏప్రిల్12,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణి ఉగాది నుండి ప్రారంభించింది. దీంతో మార్కెట్‌లో బియ్యం ధరలు క్రమంగా దగ్గుముఖం పడుతున్నాయి. గత నెల వరకు ఫైన్ క్వాలిటి క్వింటాల్‌కు రూ.6500నుండి 5800వరకు పలికాయి. ఇప్పుడు అదే బియ్యం క్వింటాల్‌కు రూ.500తగ్గింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సన్నరకం వరి సాగును ప్రోత్సహించడంతో పాటు అధనంగా క్వింటాల్‌కు రూ.500బోనస్ ప్రకటించడంతో రైతులు సన్నాలకే మొగ్గుచూపుతున్నారు. ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లాలో 80శాతం సన్నబియ్యం పంపిణి చేయడం జరిగింది. ఈ పథకాన్ని తెల్లరేషన్ కార్డు దారులు సద్వినియోగం చేసుకుంటున్నారు. గత బిఆర్ఎస్ పాలనలో రేషన్‌బియ్యం తినలేక మార్కెట్‌లో విక్రయించి సన్నబియ్యం కొనుగోలు చేసుకునే వారు. ఇదే అదునుగా భావించిన బియ్యం వ్యాపారులు అధిక ధరలకు విక్రయించే వారు. తెల్లరేషన్‌కార్డుదారులకు పంపిణీ చేసిన రేషన్‌బియ్యం నాణ్యతతో కూడుకొని ఉండడంతో ఎన్నడులేని విధంగా లబ్ధిదారులు సన్నబియ్యం తీసుకునేందుకు బారులుతీరుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుమారు 29,28,549మంది లబ్ధిదారులు ఉన్నాట్లు అధికారులు చెబుతున్నారు. రేషన్‌కార్డు ఉన్న ఒక్కొ లబ్ధిదారునికి ప్రభుత్వం ఆరు కేజిల చొప్పున ప్రతి నెల సుమారు 17,869మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. గతంలో దొడ్డురకం బియ్యం పంపిణీ చేయడంతో వాటిని లబ్ధిదారులు రేషన్‌డీలర్లకు, బియ్యం వ్యాపారులకు అమ్ముకోవడంతో పెద్ద ఎత్తున రీసైక్లింగ్ జరిగేవి. ప్రస్తుతం లబ్ధిదారులు సన్నబియ్యాన్ని ఉపయోగించుకోవడంతో మార్కెట్‌లో ధరలు దిగొచ్చాయి. ప్రస్తుతం మార్కెట్‌లో బిపిటి సోనా రూ.5400, హెచ్‌ఎంటి 6400, జైశ్రీరామ్ 5600 వరకు మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. గత నెలతో పోలిస్తే ప్రస్తుతం మార్కెట్‌లో 4వేల నుండి 5వేల వరకు విక్రయిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇదే విధంగా తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని నిరంతరం సరఫరా చేసినట్లైతే పేద, మద్యతరగతి వర్గాలకు చెందిన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# వనజీవి రామయ్యతో నర్సంపేటకు అనుబంధం



మొదటిపేజీ తరువాయి

మొక్కలు నాటారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు బెజ్జంకి ప్రభాకర్, గిరగాని సుదర్శన్‌గౌడ్ గోక రామస్వామి జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు మహిళా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు. వనజీవి రామయ్య మృతితో పర్యావరణానికి తీరని లోటని ఈ సందర్భంగా నర్సంపేట ప్రజలు గుర్తు చేసుకున్నారు.

# ఇచ్చిన హామీలను విడతల వారిగా అమలు చేస్తున్నాం







మొదటిపేజీ తరువాయి

కాకుండా జంగాలపల్లి గ్రామం నుండి జగ్గనగూడెం గ్రామం వరకు చేపట్టిన ప్రధాన రోడ్డు పనులు చివరి దశలో ఉన్నాయని అన్నారు. జగ్గన్నగూడెం గ్రామం వద్ద గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లో లోవల్ బ్రిడ్జి నిర్మించింది అని అయినప్పటికీ ఏజెన్సీ గ్రామాల ప్రజల ఇబ్బందులను గుర్తించి ఐదు కోట్ల రూపాయలతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఏజెన్సీ గ్రామాల ప్రజలు రెండు పంటలు పండించుకోవడానికి కాల్వల ద్వారా గోదావరి జలాలను తరలించడం జరుగుతుందని, లక్నవరం సరస్సులో నిత్యం నీరు నిల్వ ఉండే విధంగా స్టోరీ చేయడం జరుగుతుందని వివరించారు. ఏజెన్సీ గ్రామాలలోని ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వారం లోగా చేపట్టడం జరుగుతుందని, లబ్ధిదారుల ఎంపిక పక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వెనుకబడిన ప్రజల కలలు నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు పోతున్నానని, రానున్న రోజులలో ములుగు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎమ్మార్వో విజయ భాస్కర్, పంచాయతీరాజ్ ఇ, ఇ, అజయ్ కుమార్, ఆయా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీతో పేదల కళ్ళలో ఆనందం.

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.

*శాయంపేట, ఏప్రిల్ 12, (ప్రభాతవార్త)*

సన్నబియ్యం పంపిణీతో ప్రజల కళ్లల్లో ఆనందం వ్యక్తం చేస్తున్నారని వారికి ఆహార భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష  ్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శాయంపేట మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మారపెల్లి సమ్మయ్య ఇంట్లో ప్రభుత్వం అందించిన సన్నబియ్యంతో వండిన భోజనాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నేలపై కూర్చుని భోజనం చేశారు. అంతకుముందు సమ్మయ్య కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం పంపిణీతో పేదవారి కళ్ళలో ఆనందాన్ని



స్వయంగా చూశానన్నారు. స్వయంగా సన్నబియ్యం లబ్దిదారుడి ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం సంతోశాన్నిసంతృప్తినిచ్చిందన్నారు. భోజన అనంతరం సమ్మయ్య కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందజేశారు. శాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పంపిణీ చేశారు. సురేఖ మండల సమాఖ్య శాయంపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 842 మహిళా స్వయం సహాయక సంఘాలకు 1 కోటి 59 లక్షల 60 వేల రూపాయల విలువ కలిగిన జంబో చెక్కును అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా పరిపుష్టి సాధించేందుకు ప్రజా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలను అందించడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష  ్యమన్నారు.

## 17న చలో సెక్రటేరియట్‌ను విజయవంతం చేయాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :*

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం కేయూ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం నిర్వహించిన సమావేశంలో అధ్యక్షుడు డాక్టర్ వై. రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12యూనివర్సిటీలలో పనిచేస్తున్న 900మంది పార్ట్ టైం అధ్యాపకులు ఈనెల 17న చలో సెక్రటేరియట్ అనే కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా వివిధ యూనివర్సిటీలలో పని చేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే ప్రత్యక్ష రిక్రూట్మెంట్ ఉద్యోగాలలో పార్ట్ టైం అధ్యాపకులను అంతర్గత అభ్యర్థులుగా గుర్తించి ఉద్యోగాలలో వెయిటేజ్ ఇవ్వాలన్నారు. పార్ట్ టైం అధ్యాపకులకు జాబ్ సెక్యూరిటీ ఇచ్చిన తర్వాత నే రిక్రూట్మెంట్ చేయాలన్నారు. అర్హత కలిగిన పార్ట్ టైం అధ్యాపకులకు కాంట్రాక్ట్ అధ్యాపకులుగా ప్రమోషన్ ఇవ్వాలన్నారు. జీవో నెంబర్ 21 లోని మార్గదర్శకాలలో కొన్ని మార్పులు చేయాలని కోరారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాలకు అర్హత పీజీ కాబట్టి పీజీకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. డిగ్రీకి ఇచ్చిన 8 మార్కులను తీసివేసి పీహెచ్డీకి కలిపి మొత్తం 30మార్కులను యుజీసీ మార్గదర్శకాల మేరకు పీహెచ్డీ కే ఇవ్వాలని కోరారు. జెఆర్ఎఫ్, యుజిసి నెట్, స్లేట్, సెట్ మరియు ఎంఫిల్ డిగ్రీ ల కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. జీవో నంబర్ 21లో పేర్కొన్న విధంగా ఏ, బి సెక్షన్‌లలో వచ్చిన మార్కులను కలిపి 1:30 నిష్పత్తి రేషియోలో నూతన రిక్రూట్మెంట్ లో పార్ట్ టైం అధ్యాపకులకు ఇంటర్వ్యూలో అర్హత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో డాక్టర్ రమేష్ డాక్టర్ శ్రీధర్ డాక్టర్ సంజీవ్ డాక్టర్ లక్ష్మణ్ డాక్టర్ రాజు డాక్టర్ మాధవి డాక్టర్ ప్రభాకర్‌లు పాల్గొన్నారు.



## యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులందర్నీ రెగ్యులరైజ్ చేయాలి

### - ఎంపీ కడియం కావ్యకు వినతి పత్రం అందచేత

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1270మంది యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేసే విధంగా ప్రభుత్వంపైన ఒత్తిడి చేయాలని శనివారం వరంగల్ ఎంపీ కడియం కావ్య ను తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ



ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందించారు. ఈ వినతి పత్రంలో వివిధ రాష్ట్రాలలో విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల్ని ఏ విధంగా రెగ్యులరైజ్ చేశారో వాటికి సంబంధించి వివరాలు తెలియజేస్తూ రెగ్యులరేషన్ ఆలస్యమైతే అబ్జార్బన్ చేసుకొని ఉద్యోగ భద్రతతో కూడిన యుజిసి ఏడో వేతన ఒప్పందం ప్రకారం బేసిక్ ప్లస్ డిఏ ప్లేస్ హెచ్ఆర్ఏ ప్లస్ 3ఇంక్రిమెంట్ ఇవ్వాలని మాకు ఉద్యోగ భద్రత కల్పించిన తర్వాతనే నోటిఫికేషన్ ఇవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్, జేఏసీ నాయకులు డాక్టర్ సాధు రాజేష్, డాక్టర్ టి నాగయ్య, డాక్టర్ సంగీత్ కుమార్, డాక్టర్ లక్ష్మారెడ్డి, డాక్టర్ ఎం లింగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సంఘం అధ్యక్షులు ఆసనాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ పోరాటం.

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి.

*శాయంపేట, ఏప్రిల్ 12, (ప్రభాతవార్త)*

భారతదేశ స్వాతంత్రం, ప్రజాస్వామ్యానికి నిర్మాతగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాటం చేస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు మండలంలోని మైలారం, హుస్సేన్ పల్లి గ్రామాలలో నాయకులతో కలిసి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ రాజ్యసభలో రాజ్యాంగంపై జరిగిన చర్చలో కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినా ప్రధాని మోదీ సమర్థించారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం, గత ప్రభుత్వం అధికార గర్వంతో రాజ్యాంగాన్ని మారుస్తామని అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజల హక్కులను ఉల్లంఘించడమేనన్నారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు ప్రణయ్ దీప్ మండల నాయకులు చల్లా చక్రపాణి, మారపల్లి రవీందర్, వైనాల కుమారస్వామి, చిందం రవి, డి టి రెడ్డి ప్రకాష్ రెడ్డి, చిట్టి రెడ్డి రాజిరెడ్డి, జంగారెడ్డి, ఐలయ్య, మామిడిపల్లి సాంబయ్య, మసికే కుమారస్వామి, మారపల్లి కట్టయ్య, లడే రాజ్ కుమార్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.




## నేరాలు-దారుణాలు

## అనుమానస్పదంగా వృద్ధురాలు

*పర్వతగిరి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*

అనుమానస్పదంగా వృద్ధురాలు మృతిచెందిన సంఘటన మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన బరిగెల గోపమ్మ(65) భర్త లేట్ వీరస్వామి కూలీ పనులు చేస్తూ జీవనం కొనసాగించేది. ఈ క్రమంలో శుక్రవారం మధ్యాహ్నం 12గంటల సమయంలో చింతపట్ల కృష్ణ ఇంటికి వెళ్లివస్తానని చెప్పి రాకపోవడంతో నతకు వరుసకు కూతురు అవుతున్న గద్దల యశోద భర్త పరమేశ్వర్ పర్వతగిరి స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది. శనివారం బరిగోల గోపమ్మ పర్వతగిరిలోని పూలకమ్మ చెరువులో శవమై తేలగా శవపంచనామ నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని ఆమె బంధువులకు అప్పగించారు

## గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

*పర్వతగిరి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*

గడ్డి మందు తాగి వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని



అనంతారం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మొగుళ్ల వెంకన్న(74) కుమారుడు మొగుళ్ల వినోద్‌కుమార్ ఫిర్యాదు మేరకు ఆరు నెలల నుండి హైబిపి, కడుపు నొప్పితో బాధపడుతూ ఆర్ఎంపీ వద్ద వైద్యం చేసుకునేవాడు. అయినా తరుచూ ఇట్టి విషయం గురించి బాదపడుతూ ఉండేవాడు. శుక్రవారం వ్యవసాయ పనులకు వెళ్తానని చెప్పి గడ్డిమందు తాగి అపస్మారక స్థితిలో ఉండగా అన్ని ఎంజిఎం హాస్పిటల్ నుండి ఎన్ఎస్ఆర్ ఆరెపల్లి హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు బాదిత కుటుంబ సభ్యులు పేర్కొన్నట్లు పర్వగిరి ఎస్ఐ తెలిపారు. ఇట్టి సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

**-పరామర్శించిన మాజీ ఎంపి ఎర్రబెల్లి....**

సీనియర్ కార్యకర్త మొగుళ్ల వెంకన్న మృతిచెందిన విషయం తెలుసుకొని మాజీ ఎంపి ఎర్రబెల్లి దయాకర్‌రావు అనంతరాంలోని మృతుడి స్వగృహానికి చేరుకొని పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తలిపారు. ఈ పరామర్శలో సొసైటి చైర్మన్ మనోజ్, మండల పార్టీ అద్యక్షులు రాజేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ దేవేందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు రతన్ తదితరులు ఉన్నారు.

## ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం బ్రోచర్ విడుదల

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో మే5 నుంచి మే16 వరకు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం 2025ను కేయూ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీలో ఈసీఈ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రోగ్రామ్ బ్రోచర్‌ను విసి ఆచార్య ప్రతాపరెడ్డి విడుదల చేశారు. ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లుగా డాక్టర్ ఎక్తా గోయల్ ఎన్ఐటి వరంగల్ కాకతీయ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ ఆసిమ్ ఇక్బాల్ వ్యవహరిస్తారని తెలిపారు. ఈఎఫ్‌డిపి ప్రోగ్రాంలో ఏఐ సాంకేతికతను మిషిన్ లర్నింగ్ సెమీ కండక్టర్ టెక్నాలజీలో రీసెర్చ్ ఫ్రెండ్స్‌పై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేయూ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ ఆచార్య రమణ, డాక్టర్ వి. మహేందర్, డాక్టర్ నాగరాజు, డాక్టర్ రాజేష్ రెడ్డి, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కాటారం వార్త

# అంబేద్కర్ అంటే అందరివాడని అర్థం

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**అన్ని వర్గాలకు రాజ్యాంగ ఫలాలు**

**అందించిన మహనీయుడు**

**అంబేద్కర్**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట**

**మధూకర్**

**సూరారంలో డాక్టర్ బి.ఆర్**

**అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ**

*మహదేవపూర్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటేనే అందరివాడనే అర్థమని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మహదేవ్‌పూర్ మండలం సూరారం గ్రామంలో మాజీ సర్పంచ్ నాగుల సుజాత-లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, భూపాలపల్లి మాజీ జెడ్పీ చైర్మన్ జక్కు శ్రీ హర్షిణీ రాకేష్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కలిస్ట్‌లంటే కేవలం ఎస్సీలు కాదని, అన్ని వర్గాలకు చెందిన వాడని ఆయన అన్నారు. ఆనాడు రాజ్యాంగం రాసింది అంబేద్కర్ అని చెప్పిన తర్వాత కూడా ఆయనను ఒక్క సామాజికవర్గానికే అంటగట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎన్నికల నిర్వహణ, విద్యావిధానం, మహిళలు, విద్యార్థులు, కార్మికులకు ఏ రకమైన హక్కులుండాలని చెప్పింది అంబేద్కర్ అని ఆయన వివరించారు. అలాగే ఎస్సీలు, బీసీలకు రిజర్వేషన్‌లు కావాలన్నది కూడా ఆయననేనన్నారు. అయితే ఎస్సీల రిజర్వేషన్‌ల కోసం పోరాటం చేసిండని అంబేద్కర్‌ను ఎస్సీలకే పరిమితం చేయాలని చూశారని, అనేక కుట్రల ఫలితమేనని ఆయన వివరించారు. ప్రపంచ మేధావిగా పేరుగాంచిన అంబేద్కర్‌ను



దూరం చేయాలని ఎన్ని కుట్రలు చేసినా ఫలించవన్నారు. దేశంలోనే ఎక్కువ విగ్రహాలు అంబేద్కర్‌వే ఉన్నాయని, ఎన్ని కుట్రలు చేసినా విగ్రహాల ఏర్పాటును ఆపలేకపోతున్నారని ఆయన అన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలో అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా రచించారని, కేవలం ఎస్సీలకు మాత్రమే మేలు చేస్తే బీసీ రిజర్వేషన్‌లు ఎలా సాధ్యమయ్యాయని, ఈనాడు 42శాతం రిజర్వేషన్‌లు అడిగే హక్కు ఎక్కడి నుంచి వచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఆర్టికల్ 3 ప్రకారమే మనం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నామనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ఇవన్నీ ఉన్నా కొంతమంది అంబేద్కర్‌ను ఒక్క సామాజిక వర్గానికే అంటగట్టే ప్రయత్నాలు చేశారన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 76సంవత్సరాలు గడుస్తున్నా బారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశాల్లో ఎందుకు చేర్చలేదన్నారు. విద్యార్థి దశలోనే రాజ్యాంగం తెలిసి ఉంటే మన హక్కులు తెలుస్తాయని, ప్రశ్నించే తత్వం వస్తుందన్నారు. రాజ్యాంగంలో ఏం ఉందో తెలియకపోవడం మూలంగానే ప్రశ్నించలేకపోతున్నారని, కానీ ఈనాడు అన్ని వర్గాల్లో చైతన్యం వచ్చిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు బారత రాజ్యాంగాన్ని అన్ని బాషల్లో ఒక సబ్జెక్ట్‌గా పాఠ్యాంశాల్లో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని వర్గాల కోసం పోరాడిన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచన, ఆకాంక్ష ఉండటం గొప్ప విషయమన్నారు. ఏప్రిల్ మాసమంతా మహనీయుల మాసమని, ఈ మాసంలో ప్రతి మహనీయుడిని స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

**ప్రతి ఒక్కరు అంబేద్కర్‌ను అర్థం చేసుకోవాలి...**
**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

రాజ్యాంగం అందించమే కాకుండా ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన డాక్టర్ బీఆర్ఎస్ అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలని, ఆయన గురించి తెలుసుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మహదేవ్‌పూర్ మండలం సూరారం గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహవిష్కరణలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈనాడు అంబేద్కర్ అంటే తెలియని వాళ్లు కేవలం ఎస్సీల కోసమే ఆలోచన చేసిండ్లని అనాలోచితంగా మాట్లాడుతున్నారని అన్నారు. అంబేద్కర్ ఏ ఒక్కరి వాడు కాదనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. అయితే స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేండ్లు అయినా ఇంకా రాజ్యాంగం గురించి తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యంగా మంథనిలో రాజ్యాంగం గురించి తెలియకపోవడం, అంబేద్కర్‌ను అర్థం చేసుకోకపోవడం బాదాకరమన్నారు. ఓట్లు వస్తే ఇక్కడి పరిస్థితులు ఎలా ఉంటాయో...ఓట్ల తర్వాత ఎలా ఉంటాయో అర్థం చేసుకోవాలన్నారు. రాజ్యాంగ ఫలాలు అందాలనే మహనీయులు ఆలోచన చేసిండ్లో ఆ ఫలాలు ఎంతమేర అందాయని చర్చించకపోతే పరిస్థితులు మారవన్నారు. అంబేద్కర్ అంటే అందరివాడని ఆలోచన వచ్చే విధంగా లక్ష్మారెడ్డి సొంత ఖర్చులతో ప్రధాన కూడలిలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయమని, విగ్రహ ఏర్పాటుకు సహకారం అందించిన ప్రతి ఒక్కరిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. అన్ని వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందించిన అంబేద్కర్ గురించి ఆలోచన చేసి అర్థం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, అంబేద్కర్ అభిమానులు, పలు సంఘాల నాయకులు, సూరారం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నది హారతి

*కాళేశ్వరం,ఏప్రిల్ 12, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం దేవదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు ప్రతి నెల పౌర్ణమి రోజున నిర్వహించే గోదావరి నది హారతి కార్యక్రమం కాళేశ్వరం లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం నుండి మంగళ వాయిద్యాలు వేదమంత్రాలతో గోదావరి నది వద్దకు వెళ్లి నది హారతి కార్యక్రమం నిర్వహించారు. సూపరింటెడెంట్ బుర్రి శ్రీనివాస్, అర్చకులు గ్రామస్తులు భక్తులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు

*కాళేశ్వరం ఏప్రిల్ 12 ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో కట్టామీద ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకం.పూజ కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ఈఓ ఎస్ మహేష్, బుర్రి శ్రీనివాస్, గ్రామస్తులు దాతలు భక్తులు పాల్గొన్నారు

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

*మహదేవపూర్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*



మహదేవపూర్ మండల కేంద్రంలోని గడి హనుమాన్ దేవాలయంలో శనివారం రోజున హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో స్వామి వారికి చందన అభిషేకం జరిపించారు. అనంతరం గడి హనుమాన్ నగర్ భక్తులు హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

**కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్**

*మల్హర్ రావు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*

మండలంలోని నాచారం గ్రామ శివారులో గల అటవీ ప్రాంతంలో ప్రభుత్వ నిషేధిత పేకాట ఆడుతున్న స్థావరాలపై పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేయడం జరిగిందని కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్ తెలిపారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 17 మంది వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుంచి 1,50,000 నగదు మరియు 5 బైకులు, 17 సెల్ ఫోన్లు, 52 ప్లేయింగ్ కార్డ్స్ ని సీజ్ చేసి, 17 మంది వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.ఈ దాడిలో పోలీస్ సిబ్బంది మరియు టాస్క్‌ఫోర్స్ పోలీసులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకి ధన్యవాదములు తెలిపిన బ్యాట్మెంటన్ క్రీడాకారులు

*కాటారం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*

కాటారం మండల కేంద్రంలోని బ్యాట్మెంట్ క్రీడాకారుల విన్నపం మేరకు ఇండోర్ బ్యాట్మెంటన్ కోర్ట్ కొరకు కోటి రూపాయలు నిధులు మంజూరు చేసినందుకు క్రీడాకారులు అందరు మంత్రివర్యులు శ్రీధర్ బాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నేడు ఉదయం జరగబోయే ఇండోర్ బ్యాట్మెంటన్ కోర్టు శంకుస్థాపన కార్యక్రమానికి క్రీడాకారులు అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.ఈ కార్యక్రమంలో బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధ్యక్షులు భాను, గౌరవ అధ్యక్షులు పంతకాని సమ్మయ్య, చీర్ల సమ్మిరెడ్డి, ఉపాధ్యక్షులు ఆత్మకూరి కుమార్ యాదవ్, డోంగిరి చంద్రయ్య, గడ్డం కొమురయ్య యాదవ్, రాజారామ్,కుమ్మరి అశోక్, లింగమూర్తి, కడారి శేఖర్, గంట దేవదాస్, మరుపాక రాజు, డోంగిరి రవి తదితరులు పాల్గొన్నారు...



## పోషక విలువలు కలిగిన ఆహారంను తీసుకోవాలి

**గొల్లపల్లి అంగన్వాడీలో ఘనంగా పోషణ పక్వాడ వేడుకలు**

*కాటారం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*

కాటారం మండలం రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లపల్లి అంగన్వాడి కేంద్రంలో శనివారం పోషణ పక్వాడ కార్యక్రమన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ సువర్ణ మాట్లాడుతూ..స్థానిక ఆహార పదార్థాలు, చిరుధాన్యాలను ఉపయోగించి ఆహార వంటకాలను తయారు చేయడం, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పద్ధతులను వివరించారు. లోపా పోషణ నివారించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం అని అన్నారు. గ్రామ ప్రజల్లో ఆరోగ్యం, పోషణ స్థితి గురించి అవగాహన కల్పిస్తూ వారికి తగు సూచనలను అందించి ఆరోగ్యవంతులుగా మార్చాలని ప్రభుత్వం ఈ కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. స్థానికంగా దొరికే బెల్లం, నువ్వులు, పల్లీలు, సీజనల్ పళ్ళు ఆహారంలో చేర్చుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జే. సునిత, ఆశా వర్కర్ పార్వతి, సరిత, తల్లులు, చిన్నారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# నియో డెంటల్ క్లినిక్ ను ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

*ప్రభాతవార్త హనుమకొండ టౌన్:*

హనుమకొండ బాలసముద్రంలో శనివారం రోజు ఉదయం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నియో డెంటల్ క్లినిక్ ను ప్రారంభించారు మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని డాక్టర్ మోనిక డెంటల్ సర్జన్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోనిక మాట్లాడుతూ మా వద్ద ఆధునిక పద్ధతిలో దంత సమస్యలకు చికిత్స చేయడం జరుగుతుందని దానితోపాటు రూట్ కెనాల్ ట్రీట్మెంట్ ఇంప్లాంట్స్ ఆర్తో డయాన్టిక్స్ చిన్నపిల్లలకు దంత చికిత్సలు కాస్మోటిక్ డెంటల్ ఫీలింగ్స్ టూత్ వైట్ వైటనింగ్ వంటి వివిధ రకాల పద్ధతుల్లో చికిత్స అందించడం జరుగుతుందని నగరవాసులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి చికిత్స అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు శ్రేయోభిలాషులు మిత్రులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు








# తీరని ఆసరా ఆశలు!!

**కొత్త ప్రభుత్వంలోనూ నెరవేరని ఆశలు**

**గత ప్రభుత్వంలో 57 ఏండ్లకే పింఛన్ గాలికే**

**రూ.4వేల పింఛన్ ఎప్పటి నుంచి ఇస్తారో తెలియక అయోమయం**

*( పరకాల ప్రభాత వార్త)*

గత ప్రభుత్వంలో నూతన పింఛన్ల జారీ నిలిచిపోయింది. దరఖాస్తులు చేసుకున్న పింఛన్ రాకపోవడంతో వారి ఆశలు ఆడియాశలయ్యాయి. 2018 ఎన్నికల్లో 57ఏండ్లు నిండిన వారికి పింఛన్ మంజూరు చేస్తామని రెండోసారి అధికారం చేపట్టిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాటతప్పింది. కనీసం భర్త చనిపోతే భార్యకు, భార్య చనిపోతే భర్తకు పింఛన్ బదలాయింపు కూడా జరగడం లేదు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 2 వేల పింఛన్ ను రూ.4 వేలకు పెంచి ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల హామీ ఇచ్చింది. రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. బీఆర్ఎస్ ను ప్రజలు ఓడించారు. కాంగ్రెస్ కు అధికారం కట్టబెట్టారు. కానీ నేటికీ ఆ ఊసే లేదు. దాంతో లబ్దిదారులు గత ప్రభుత్వంలో మాదిరిగానే ఈ ప్రభుత్వంలోనూ నూతన పింఛన్ తో పాటూ, పింఛన్ బదలాయింపు కోసమూ పాట్లు తప్పడం లేదు.

**ఇంకేన్నాళ్లు..**

నూతన పింఛన్ కోసం వృద్దులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు , గీత కార్మికులు, వీవర్స్, ఫైలేరియా బాధితులు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరంతా ప్రజాపాలన సభల ద్వారా దరఖాస్తులు చేసుకున్నారు. అప్పటి నుంచి మండల కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. అధికారుల నుంచి వారికి ఎలాంటి సమాధానం లభించడం లేదు. చివరకు పింఛన్ రావడం లేదు. కొత్త ప్రభుత్వం లోనైనా తమకు కొత్త పింఛన్లు వస్తాయా? రావా? అనే బెంగతో అర్హులు ఎదురు చూశారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వంలోనూ ఆశలు అడియాశలుగానే మారుతాయా? అన్న అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల్లో హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.4 వేలకు పెంచి పింఛన్లను ఇస్తామని వాగ్దానం చేసింది. 100రోజుల్లోగా ఈ హామీ అమలు చేస్తామన్నది. కానీ వంద రోజుల పాలన ముగిసింది. కనీసం ఉగాది కానుక గానైనా ఇస్తారనుకుంటే ఇవ్వలేదు . కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచుతామన్న హామీని నెరవేర్చింది. అతి ముఖ్యమైన పింఛన్ పెంపు హామీ అమలుకు నోచుకోవడం లేదు. చేయూత స్కీమ్ కింద పింఛన్లను రూ.4 వేలకు పెంచుతామని ఎన్నికల హామీ ఎప్పుడు నెరవేర్చుతుందని ప్రశ్నిస్తున్నారు.

# సామాజిక అణిచివేత అంతం కై పోరాడుదాం

## సిఐటియు బైక్ ర్యాలీ

*ఏప్రిల్ 12, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

శ్రమ దోపిడీ సామాజిక అణిచివేత వివక్షల అంతంకై పోరాడుదాం అని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు. శనివారం సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ లో భాగంగా హనుమకొండ వేయి స్తంభాల గుడి నుండి కాళోజీ విగ్రహం వరకు స్కూటర్ ర్యాలీని సిఐటియు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాజ్యాంగాన్ని రక్షి ంచుకుందాం, కుల వివక్షత నశించాలి. సీఐటీయూ



జిందాబాద్, అంటూ పెద్ద ఎత్తున నినాదాలు దారిపొడువున చేశారు.. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని కులవ్యవస్థ మనదేశంలోనే ఉన్నదని శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతో పురోభివృద్ధి సాధించినప్పటికీ సాటి మనిషిని మనిషిగా చూడలేని దుర్మార్గపు స్థితి నేటికీ కొనసాగడం అమానుషమని ఆయన అన్నారు. కులం,మతం ప్రాంతం,లింగ బేధం లాంటి సామాజిక రుగ్మతలు మన దేశములో ప్రజల్ని కార్మిక వర్గాన్ని ఐక్యం కానివ్వకుండా దారికి అడ్డంగా ముళ్ళకంచలా ఉన్నాయని ఇది దోపిడి వర్గాల ప్రయోజనాల కోసం పాలకవర్గాలు కార్మిక వర్గంలో సున్నితమైన ఈ అంశాలను ముందుకు తెస్తున్నారని దాంతో కార్మిక వర్గ ఐక్యతకు విచ్ఛిన్నం చేసి దోపిడి వర్గాలు తమ ప్రయోజనాలను కాపాడుకుంటున్నాయని రమేష్ తెలిపారు. సామాజిక వివక్షత, అణిచివేత వివక్షలకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య మాట్లాడుతూ మనువాద సిద్ధాంతాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం అమలు చేయాలని తీవ్రంగా ప్రయత్నిస్తుందని దేశభక్తి ముసుగులో మతం పేరుతో శ్రామిక ప్రజలు కార్మికుల్లో చిచ్చు పెడుతుందని దళితులు గిరిజనులు మహిళలపై విచ్చలవిడిగా దాడులు చేస్తుందని రాజ్యాంగ స్ఫూర్తిని భగ్నం చేస్తుందని ఆయన అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని ఉప్పలయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ బోట్ల చక్రపాణి, పెండ్యా ల రవి, పుల్లా అశోక్, యన్.రజిత, నాయకులు యాస బాబు, మంద మల్లేశం, కారు ఉపేందర్, హరీష్ లతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మర్కాజిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంప్యూటర్ ట్రైనింగు

*ప్రభాతవార్త హన్మకొండ (విద్యా విభాగం) ఏప్రిల్ 12 :*

స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (మర్కాజి) లో ఉన్నత పాఠశాల మర్కాజి సౌజన్యంతో ఈరోజు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టబోతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంప్యూటర్ ట్రైనింగును మర్కాజి స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ జి.వి రామారావు ఉదయం 11.30.కు గారు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎం శ్రీనివాస్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) ఇంచార్జ్ ఆర్. మహేందర్, ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కే.వాసు ఉన్నత పాఠశాల కంప్యూటర్ ఇంచార్జ్ పి.రాజి రెడ్డి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ కాంగ్రెస్ ఒక్కటే

**బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి**

*పరకాల ఏప్రిల్ 12( ప్రభాత వార్త)*

బీఆర్ఎస్ కాంగ్రెస్ రెండూ ఒక్కటేనని, ఆ రెండు పార్టీల వైఖరి ఒకేలా ఉంటోందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి ధ్వజమెత్తారు. బిజెపి ఆధ్వర్యంలో గావ్ చలో కార్యక్రమంలో భాగంగా పరకాల పట్టణంలో బిజెపి పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, పరకాల కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ కాళి ప్రసాద్ రావు, డాక్టర్ స్నిరగి. సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశంలోని అతి పెద్ద పార్టీగా ఏర్పడిందని బిజెపి సంస్థాపన దినోత్సవంలో భాగంగా గావ్ చలో అనే కార్యక్రమాన్ని బిజెపి కార్యక్రమాలు ప్రజలందరి దగ్గరికి వెళ్లేందుకు పార్టీ ఆదేశించిందని ఆ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో, పట్టణంలో కుల సంఘ నాయకుల దగ్గరికి వెళ్లి ప్రజలను కలవడం వారి సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 13 నుండి 26 వరకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా నరేంద్ర మోడీ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే తెలంగాణలో కాంగ్రెస్ అబద్దాలతో అధికారంలోకి వచ్చి దిక్కుతోచని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వ భూములను అమ్ముకుంటుందని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం కూడా భూములను అమ్ముకుందని అదే విధంగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ వాగ్దానాలు కూడా సంపూర్ణంగా నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలను మహిళలను మోసం చేసిందని పేర్కొన్నారు. నిరుద్యోగుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా గెలిచిన వెంటనే బిఆర్ఎస్ ప్రభుత్వం పై అవాకులు సేవకులు పేలిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ ఒకటేనని ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటున్నారని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో డబుల్ ఇంజన్ సర్కారు తెలంగాణలో వస్తుందని కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అదేవిధంగా పరకాల పట్టణంలోని బిజెపి సీనియర్ నాయకులను, కర సేవకులను, కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారులను కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆర్పీ జయంత్ లాల్, బెజ్జంకి పూర్ణ చారి, ఎర్రం రామన్న, మార్త రాజభద్రయ్య, దగ్గు విజేందర్ రావు ,మేకల రాజవీరు, మార్త బిక్షపతి, తిరుపతిరెడ్డి, కుక్కల విజయ్ కుమార్, సంఘ పురుషోత్తం, వెలిశెట్టి శారద, మిడిదొడ్డి నరేష్ దంచనాల సత్యనారాయణ ,ఆర్ పి సంగీత, కూతురు రాజు, కా నుగుల గోపీనాథ్ ,ఆకుల శ్రీధర్, సారంగం నరేష్, ధామ సతీష్, సాదా మధుకర్, పల్లెవేన భద్రయ్య, హేమంతు, వీరేష్ చిద్రిక అశోక్ దారుణ సునీల్, గాజుల రంజిత్, బొచ్చు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# వనజీవి రామయ్య మరణం ప్రకృతికి తీరని లోటు

*ఏప్రిల్ 12, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

పద్మశ్రీ వనజీవి రామయ్య మరణం ప్రకృతి ప్రేమికులకు దేశానికి తీరని లోటని నగరానికి చెందిన పర్యావరణ పరిరక్షకుడు పద్మశ్రీ వనజీవి రామయ్య శిష్యుడు ప్రకాష్ అన్నారు. వనజీవి రామయ్య తన జీవితం మొత్తం పర్యావరణానికి అంకితం చేశారు. వనజీవి రామయ్య మరణం తనను తీవ్రంగా కలిసి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కోటికి పైగా మొక్కలు నాటిన వనజీవి రామయ్య తెలంగాణకు మరియు దేశానికి వన్నె తెచ్చారు. నోబెల్ అవార్డు దక్కాల్సిన వ్యక్తి రామయ్య. 80 ఏళ్ల వయసులో కూడా మండు వేసవి కాలంలో విత్తనాలు సేకరించే వాడు, ఎప్పుడు ఏమి మాట్లాడినా తను మాత్రం ప్రకృతిని జోడించి మాట్లాడేవారు. రామయ్య అకాల మరణం ప్రకృతి ప్రేమికులకు, దేశానికి, ప్రకృతికి తీరనిలోటు అని అన్నారు. గతంలో వనజీవి రామయ్య వరంగల్ కి వచ్చిన సందర్భంగా ప్రకృతి గురించి చర్చించుకున్నామన్నారు. రామయ్య వరంగల్ కి వచ్చిన సందర్భంగా వారితో ఫోటో దిగామని అటువంటి వ్యక్తితో ఫోటో దిగటం నాకు



# యువత ఒక నెంబర్ కాదు...డిసైడర్



**జాతీయ బీసీ సంక్షేమ సంఘం**

**ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్**

**ములుగు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** తెలంగాణలో ఎన్నికల గడువు ముంచుకొస్తుంది. రానున్న ఎన్నికల్లో యువత కీలకపాత్ర పోషించే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. 'రానున్న ఎన్నికల్లో యువత పాత్ర'ముఖ్యం. ఈ సందర్భంగా తోటకూరి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ... యూత్ ఒక నెంబర్ కాదు. డిసైడర్ అన్నారు. ఒక లీడర్ వేవ్ వచ్చిందంటే అది ఒక ఏమోషన్ ... దీనిని రాజకీయ నాయకులు వాడుకుంటున్నారని అన్నారు. యువత ఏ ఏమోషన్ పై ఉంటుందనేదే రాజకీయ నాయకుల విజయాన్ని నిర్ణయి స్తుందని పేర్కొన్నారు. ఎవరైతే విన్నింగ్ పర్సంటేజ్ ఉంటుందో వారు యువత నేనని శ్రీకాంత్ గౌడ్ అభిప్రాయపడ్డారు. ఎన్నిక ఏదైనా యువత పాత్రే కీలకమన్నారు. ఎన్ని కల సమయంలో యువత అయోమయంలో ఉంటుందన్నారు. ఇప్పుడున్న యువతను చూస్తే భయే ముస్తుందని, యువతకు పొలిటికల్ అవేర్ నేస్ అవసరమన్నారు. మన విద్యా విధానం మారాలని చెప్పారు. రాజకీయాలు వ్యాపారం కాదని అభిప్రాయపడ్డారు. చదువు కున్నవారు రాజకీయాల్లోకి రాకపోతే చదువు కొని వారు పాలిస్తారన్నారు. ప్రస్తుత కాలంలో మారోజు వీరన్న .. జార్జిరెడ్డి లాంటి వారు ఎందుకు రావడం లేదని యువతను ప్రశ్నించారు. ఎన్నికల్లో డబ్బు రాజకీయం ఎక్కువైందన్నారు. మంచి రాజకీయాలు లేక పోతే మంచి పాలన రాదన్నారు. ఇది యువత చేతుల్లోనే ఉందని అభిప్రాయపడ్డారు.యువత రాజ కీయాల్లోకి రావాలని కోరుకొండి... ఎవరైనా రాజకీయ నాయకులు పుట్టుకతో రారు. చెస్ ఆడటానికి బుర్ర కావాలి... పాలిటిక్స్ అంటే ఎక్కడ తగ్గాలో ఎక్కడ నెగ్గాలో తెలియాలన్నారు. 52 శాతం యువత ఉన్నపుడు రాజకీయాలు ఎందుకు అంటరాని వారిగా చూస్తున్నారు. రాజ కీయాలను యువత పట్టించు కుంటే... రాజకీయాలు మిమ్ముల్ని పట్టించు కుంటాయని అభిప్రాయ పడ్డారు. రాజకీయాలను రీపేర్ చేయనప్పుడు అవి బాగుపడవు . అలా చేయాలంటే ఎన్నికల్లో యువత పాత్రను పోషించాలి. సీఎంలు అంటే అది బ్రహ్మ పదార్థం కాదు. సిపిఎం, కెసిఆర్, వైయస్ రేవంత్ రెడ్డి గారు వీళ్లెవ్వరూ పుట్టుకతో రాలేదు. పాలిటిక్స్ ఎంట్రి డిసైడ్ చేసుకొండి... రాజకీయాల్లో ఓట్లను ఎలా పొందాలనే ఈజీ మెథడ్ డబ్బు..! కానీ పని చేసే నాయకులకు ఎప్పుడు గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. మీ అవసరాలు మీకే తెలుస్తాయి కాబట్టి యువత రాజకీయాల్లోకి రావాలని అన్నారు. ఒక మంచి సమాజం ఏర్పడాలంటే.. మంచి రాజ కీయాలు రావాలి . రాజకీయాల్లోకి రానంత కాలం నేరస్తులే ఏలుతారు . పదో తరగతి కూడా చదవో నోళ్లు చదువుకున్న వాళ్లను శాసిస్తున్నారు. 76 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఇంకా అసమానతలు ఉన్నాయన్నారు. మనకు మనం స్వీయ విమర్శ చేసుకోవాల్సి న అవసరం యువత పై ఉందన్నారు. ఒక నాయకుడి అవి నీతిని ప్రశ్నిస్తే.. సోషల్ మీడియా వారియర్స్ గా ఉంటూ నాయకుల గురించి కొట్టుకుంటూ వారి జెండా మోస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఎవ్వరూ అధికారంలో ఉండాలన్నది 33 లక్షల నిరుద్యోగ యువత డిసైడ్ చేస్తుందని శ్రీకాంత్ గౌడ్అభిప్రాయ పడ్డారు.

# ములుగు వార్త

## రామప్ప అభివృద్ధి పనులకు 300 కోట్లు కేంద్రం కేటాయించింది

### డాక్టర్ అజ్మీర సీతారాం నాయక్



*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

మండలంలో పాలంపేట గ్రామంలో గావ్ ఛలో అభియాన్బస్తీ ఛలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా బూతు అధ్యక్షుడు నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బూత్ పదాధికారులకు నరేంద్ర మోడీ ఇస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రామప్ప దేవాలయాన్ని సందర్శించి ఆలయ పరిసర ప్రాంతాలలో పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అజ్మీర సీతారాం నాయక్ మాట్లాడుతూ.. రామప్ప దేవాలయంలో యునెస్కో గుర్తించడానికి అనేక సార్లు పార్లమెంట్ సభలో మాట్లాడడం జరిగిందని అన్నారు, మోడీతో కలిసి చాలా సార్లు ప్రఖ్యాతి గాంచిన రామప్ప దేవాలయం చారిత్రక గురించి విశ్లేషించడం జరిగిందని అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం మాట్లాడుతూ.. ప్రపంచం లో రామప్ప యునెస్కో లో చోటు దక్కడం తెలంగాణ అదృష్టంగా భావిస్తున్నామని, రామలింగేశ్వర స్వామి రామప్ప దేవాలయంలో బీజేపీ ఆధ్వర్యంలో గుడి ఆవరణ ప్రాంతా న్ని శుభ్రం చేయడం చాలా సంతోషకరమని, కేంద్రంలో నరేంద్ర మోడీ ధర్మాన్ని కాపాడడం కోసం దేవాలయాల అన్నింటిని సమాన రీతిలో నిధులు కేటాయించడం జరుగు తుందని, కేంద్ర ప్రభుత్వం 300 కోట్లకు పైగా రామప్ప దేవాలయాన్ని అభివృద్ధి పనులకు కేటాయించిందని, రాబో యే రోజులలో రామప్ప దేవాలయం ఇంకా సుప్రసిద్ధిగా వెరిజిల్లుతుందని, రామప్ప దేవాలయం చుట్టూ చిరు వ్యాపారాలు నిరుద్యోగులుగా ఉన్నవాళ్లకి దీనితో ఉద్యోగ అవకాశాలు మెరుగుపరచడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ భూక్య జవహర్ లాల్, ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి, వెంకటపూర్ మండల అధ్యక్షుడు మల్లేష్, సీనియర్ నాయకులు పత్తి నాగేశ్వరరావు, గంగుల రాజ్ కుమార్, రెడ్డి శ్రీను, బుర్ర మహేష్, సంతోష్, వీరస్వామి పాల్గొన్నారు.

# రాజీవ్ వికాస్ దరఖాస్తు గడువు పెంచాలి.

**బి.ఎస్.ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్.**

*శాయంపేట, ఏప్రిల్ 12, (ప్రభాతవార్త)*




రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తు గడువు ముగుస్తున్న తరుణంలో ఆన్లైన్ సర్వర్ డౌన్ కావడం వలన ప్రజలు ఆన్లైన్ సెంటర్ల చుట్టూ తిరుగు తున్నారని, అధికారులు తక్షణమే దరఖాస్తు గడువు పెంచాలని బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లా డుతూ నిరుపేద యువకుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం కింద దరఖాస్తు చేసేందుకు ఆన్లైన్ సెంటర్ల చుట్టూ ప్రదక్షి ణలు చేయాల్సి వస్తుందన్నారు. సాంకేతిక లోపం కారణంగా దరఖాస్తులు ఆన్లైన్ కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలు దరఖాస్తు చేసుకునేందుకు ఆన్లైన్ సెంటర్లకు వస్తున్నారని సాంకేతిక లోపం సంబంధించి సమస్యకు పరిష్కారం చూపాలని సాంకేతిక కారణాలతో ఇబ్బందులు పడుతున్న యువకులకు రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తు గడువు పెంచి దరఖాస్తులను స్వీకరించాలని కోరారు.

# రైతు ప్రభుత్వం లో ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్లలో ధాన్యాన్ని విక్రయించి 500 బోనస్ పొందాలి

*రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 12*



గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశశ్విని ఝాన్సీ రెడ్డి గారి ఆదేశాల మేరకుఈరోజు రాయపర్తి మండలం జేతురాం తండా గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పర్చిన ప్రభుత్వ యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డీమరియు రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈధులకంటి రవీందర్ రెడ్డి అనంతరం రాయపర్తి మండల కేంద్రంలోని తెలుగు భారతి (ఐకెపి) ఆధ్వర్యంలో ఏర్పర్చిన ప్రభుత్వ వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక రైతులు అధికారులతో కలిసి ప్రారంభించి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డీ మరియు రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈధుల కంటి రవీందర్ రెడ్డి ఈ సందర్భంగా వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డీ గారు మాట్లాడుతూ, ఎంమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రేడ్డి గారి ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలునూ ప్రారంభిన్చచ అని తెలిపారు,రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని మద్దతు ధర పొందాలని తెలిపారు,సన్నవడ్లకు క్వింటా లుకు రూ.500 బోనస్ చెల్లిస్తామని, ఎవరూ ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు, ధాన్యంలో తరుగు పేరుతో కోతలు లేకుండా చివరి గింజవరకు ధాన్యం కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు, కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో రైతులకు డబ్బులు చెల్లించేలా చర్యలు చేప ట్టినట్లు తెలిపారు, బీఆర్ఎస్, బీజేపీ అసత్య ప్రచారాలు నమ్మవద్దని రైతులను కోరారు, ప్రభుత్వం ప్రకటించిన మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు చూసు కోవాలని తెలిపారు. రైతుకు అండగా ఉంటానని,ఏ చిన్న సమస్య తలెత్తినా ఫోన్ చేస్తే స్పందిస్తానని హామీ ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, జెతురం తండా గ్రామ పార్టీ అధ్యక్షులు వీరు నాయక్, రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్,మండల ముఖ్య నాయకులు, ఐకెపి నిర్వాహకులు,స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏస్ఎఫ్ఐ 5వ మహాసభలను విజయవంతం చేయండి

**( పరకాల ప్రభాత వార్త)** జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ అన్నారు. శనివారం పరకాల పట్టణంలోని ప్రభుత్వజూనియర్ కళాశాలలో రాష్ట్ర మహాసభల పోస్టర్స్ విద్యార్థుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర మహాసభలు ఈనెల 25, 26, 27, తేదీల్లో ఖమ్మం జిల్లాలో జరుగ నున్నాయని తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ మహాసభల్లో చర్చలు జరిపి భవిష్యత్తు పోరాటాలను రూపొంది స్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల పూర్తిగా నిరక్ష ్యం వహిస్తుందన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను ఎనిమిది వేల కోట్లకు పైగా పెండింగ్ లో పెట్టిందని వెంటనే వాటిని విడు దల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ , పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, ఎస్ఎఫ్ఐ నాయకులు బన్నీ ,అజయ్, కుమార్, ప్రణయ్ ,విజయ్, బంటి పాల్గొన్నారు.



# ధామేరలో పోషణ పక్షం

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

పోషణపక్షం. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా పిల్లలకు బాలింతలకు పిల్లల తల్లులకు గర్భిణీలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారుపిల్లలను ప్రతిరోజు అంగన్వాడి సెంటర్ కు పంపించాలని సెంటర్లో ఏర్పాటుచేసిన పోషకాహారం ను తింటేనే ఎదుగుదల తో పాటు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని అన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోషణ పక్షం పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ధామేరా. (ఐదవ) సెంటర్ అంగన్వాడి టీచర్లు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు సాతురి. ప్రేమలత ఈ సందర్భంగా విలేకర్ల సమావేశములో అన్నారు వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా వి హెచ్ ఎస్ ఎన్ డి (ఇమీనైజేషన్) నీ ఐదవ సెంటర్లో కార్యక్రమాన్ని నిర్వహించి తల్లులకు. బాలింతలకు పౌష్టికాహారం గురించి తెలియజేశారు అలాగే చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి తెలియజేసి వారి యొక్క ఆవశ్యకత గురించి తెలియపరి చారు తల్లిపాలు ప్రాముఖ్యత 6 నెలలు దాటిన పిల్లలు పోషకాహారం తీసుకోవాల్సి జాగ్రత్తలపై పోషణ పక్షం చిత్రపటం వేసి బాలింతలకు పిల్ల తల్లులకు గర్భిణీ స్త్రీలకు అవగాహన కార్యక్రమం చేపట్టామని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ప్రేమలత త్రివేణి శ్యామల తో పాటు ఆయాలు లలిత ఏఎన్ఎం సుజాత . వసంత ఆశా కార్యకర్తలు. నర్మద కవిత . శ్రీలత నీరజ గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు పాల్గొన్నారు..

# గోవిందరావుపేట మండలానికి అండగా మంత్రి సీతక్క హామీ

అకాల వర్షం వలన ఇండ్లు కూలిపోయిన కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ.
ఎవరు అధైర్యపడనవసరం లేదు,
రైతులకు అండగా నేను ఉంటాను,
నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తాం...
అకాల వర్షం వలన అధికారులు జరిగిన నష్టాన్ని సర్వే చేశారు.....
ఇండ్లు నష్టపోయిన కుటుంబాలను సర్వే చేసి తగు నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు.....
వర్షాల వల్ల తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. మంత్రి సీతక్క





**గోవిందరావుపేట ప్రభాతవార్త.** గత వారం రోజుల క్రితం అకాల వర్షం వలన, గోవిందరావుపేట మండలాన్ని అతులాకుతలం చేసిన వడగండ్ల వాన ఈదర గాలులతో వరి, మామిడి తోటల రైతులను పూర్తిగా పంట నష్టపోయారని, ఈదుర గాలులతో ఇండ్ల పైకప్పులు లేచిపోవడంవలన, గ్రామాలలో చిరు వ్యాపారస్తులు నష్టపోయారని వారికి అండగా మేము ఉన్నామని మంత్రి సీతక్క ఆమె అన్నారు. గోవిందరావుపేట మండల దుంపెల్లిగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల యందు ములుగు జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్ ఆధ్వర్యంలో వడగండ్ల వాన వల్ల నష్టపోయిన కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి అనసూయ సీతక్క, విచ్చేసి అకాల వడగండ్ల వర్షం వలన ఇండ్లు కూలిపోయి నష్టపోయిన కుటుంబాలకు తాత్కాలిక ఉపశమనం కోసం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. వర్షం వల్ల నష్టపోయిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నూతన గృహాన్ని నిర్మిస్తాం అని,హామీ ఇచ్చారు. ఈ సందర్భముగా సీతక్క మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షం మరియు సుడిగాలి భీభత్సం వలన ములుగు జిల్లా అంతటా కోతకు వచ్చిన వరి పంట వడగండ్ల వానకు ధాన్యం రాలిపోయి నీటి పాలు అయింది అని, చేతికి అందిన మామిడి, రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, వారికి ఖచ్చితంగా పంట నష్టం అందజేస్తాం అని, ఇప్పటికే అధికారులు జిల్లాలోని గ్రామాల్లో తిరిగి సర్వే చేసి పంట నష్టాన్ని అంచనా వేశారని, వారి నివేదిక పంపాలని ఆదేశాలు జారీ చేశారని, పంట నష్టం నివేదిక పంపగానే నష్టపోయిన ప్రతి ఒకరికి నష్ట పరిహారం అందజేస్తామని అన్నారు. అలాగే సుడిగాలి భీభత్సం వలన ఇంటి పై కప్పులు ఎగిరిపోయి నిలువ నీడ లేకుండా నష్టపోయిన కుటుంబాలకు తాత్కాలిక ఉపశమనం కోసం నిత్యవసర సరుకులు అందజేశాం అని, సుడిగాలి వల్ల నష్టపోయిన కుటుంబాలను సర్వే చేసి వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నూతన గృహాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అలాగే తడిసిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. అందరికీ అండగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అండగా ఉంటారని, అకాల వర్షం వల్ల జరిగిన నష్టాన్ని రేవంత్ రెడ్డికి చెప్పడం జరిగింది అని, ఖచ్చితంగా నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రజా ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారనీ అన్నారు. ఇప్పటికే వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర్ రావు తో కూడా మాట్లాడడం జరిగింది అని, అందరికీ అండగా నేనుంటా అని, ప్రతి ఒక్కరికీ నష్ట పరిహారం అందేలా చూస్తా అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, ములుగు గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటేష్, డీఎస్పీ రవీందర్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, ఎంపిడిఓ జవహర్ రెడ్డి, ఎమ్మార్వో సృజన్ కుమార్, పిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, చింత క్రాంతి, జెట్టి సోమయ్య, కనతల నాగేందర్, గుణపాక సుధాకర్, దాసరి సుధాకర్, పెండం శ్రీకాంత్, కట్ల జనార్దన్ రెడ్డి, సూది రెడ్డి జనార్దన్ రెడ్డి, మిర్యాల యాదగిరి రెడ్డి, కొల్లు శ్రీనివాస్ రెడ్డి, బద్దం లింగారెడ్డి, పంగ శీను, యూత్ నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# క్రికెట్లో పసర యూత్ టీం ప్రతిభ

## ఘనంగా మూసిన జిల్లా స్థాయి జె పి ఎల్ క్రికెటర్మెంట్.



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** గత నెల మార్చి 26న మొదలై ఏప్రిల్ 11 తో ఎంత ఘనంగా ముగిసిన జిల్లా స్థాయి టోర్నమెంట్. జిల్లా స్థాయిలో జె. పి.ఎల్. 2 పేరిట జరిగిన క్రీడా పోటీల్లో జిల్లాలో ఉన్నటువంటి అన్ని మండలాల నుంచి 48 టీములు పాల్గొన్నాయి. గోవిందరావుపేట మండలం పసర గత మూడు రోజుల క్రితమే ఫైనల్కు చేరుకుంది. వాజేడు మండలం కొంగాల ఫైనల్ కి రాగా శుక్రవారం పసర కొంగాల ఫైనల్ మ్యాచ్ ఆడాయి. పసర జట్టు విజయం కైవసం చేసుకుంది. ఆల్ రౌండ్ ప్రతిభ కనబరిచి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును, షీల్డ్ ను కైవసం చేసుకుని తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ లీడర్ దాన సరి సూర్య, గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భానోత్ రవి చందర్, వంగ రవి యాదవ్, ములుగు టౌన్ యూత్ అధ్యక్షులు సుమన్ రెడ్డి, గోవిందరావుపేట మండలం పిఎసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి వారి చేతుల మీదుగాపసర జట్టు అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సూర్య మాట్లాడుతూ .. క్రికెట్లో 48 టీములు పాల్గొనడం, ఆడడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. యువత ఎవరైనా సరే నన్ను సంప్రదిస్తే నా వంతు సహాయం అందిస్తానని అన్నారు. కొంగల కెప్టెన్ మాట్లాడింది విని, కొంగాల జట్టుకు క్రికెట్ కిట్టు స్పాన్సర్ చేస్తున్నానని ఈ సందర్భంగా తెలిపారు. 9 మండలాల నుంచి 48 టీములు వారీగా జరిగిన పోటీల్లో ఉత్తమ ప్రతిభతో పసర, కుంగాల టీమ్లు ఫైనల్ కు చేరుకున్నాయన్నారు. చివరకు అత్యుత్తమ ప్రతిభతో పసర టీము విజేతగా నిలిచిందన్నారు. ఈ ఫైనల్ మ్యాచ్లలో ప్రతి మ్యాచ్లో ప్రతిభ కనబరిచిన బెస్ట్ బ్యాట్స్మెన్ గా ముప్వ భాను ప్రకాష్ ను మ్యాచ్ సిరీస్ రావడంతో పన్నాల ఎల్లారెడ్డి భాను ప్రకాష్ ని ఘనంగా సత్కరించి, సిఎస్ చైర్మన్ మాట్లాడుతూ, గత 20 సంవత్సరాల క్రితం మేము ములుగు జిల్లా తంగడి స్టేడియంలో క్రికెట్ టోర్నమెంట్ విభాగంలో పసర నుంచి నేను నా బృందంతో కలిసిపసర జట్టుకు విజయం అందుకున్నాము. టోర్నమెంట్ నిర్వ హించిన ఆర్గనైజేషన్ కిరణ్ ని మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపు తున్నానని, అదేవిధంగా ఇప్పుడు ఉన్న యువత ఐక్యత చూశాను వాళ్ళ ఫీల్డింగ్ బౌలింగ్ బ్యాటింగ్ అద్భుతంగా ఉందని, పసర జట్టు ఐక్యతతో విజయం సాధించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను ఆయన అన్నారు . అదేవిధంగాపసర మొదటి బహుమతిగా యాభై వేలు, వాజేడు మండలం కొంగల జట్టుకి 25వేల ద్వితీయ బహుమతి, తాడ్వాయి 15 వేల తృతీయ బహుమతి, దేవగిరి పట్నం పదివేల రన్నప్రజను అందుకున్నారు. బెస్ట్ బౌలర్ గా వాజేడు మండలం కొంగల గ్రామానికి చెందిన వెంకటేష్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సిరీస్ తీసుకున్నారు.మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు తనకు దక్కాయని వెల్లడించారు. అభినందించిన వారిలో ఉన్నారు.

# గుడుంబా తయారు చేస్తున్న వ్యక్తి పై కేసు నమోదు

..ఎస్సై తాజుద్దీన్.



**ఏటూరునాగారం రూరల్,ఏప్రిల్ 12, ప్రభాత వార్త :** మండల కేంద్రంలోని ముదిరాజ్ కాలనీలో ఓ ఇంట్లో గుడుంబా తయారు చేస్తున్నారనే నమ్మదగిన సమా చారం మేరకు ఎస్సై తాజుద్దిన్ తమ సిబ్బందితో దాడులు నిర్వ హించారు. ఈ దాడుల్లో గుడుంభా తయారు చేస్తున్న బట్టీని, 400 లీటర్ల పానకాన్ని ద్వంసం చేశారు.10 లీటర్ల గుడుంభా స్వాదీనం చేసుకుని గాడిచర్ల నారాయణ అనే గుడుంభా తయారీ దారుడి పై కేసు నమోదు చేశారు.ఈ దాడుల్లో ఎస్సై తాజుద్దిన్ తో పాటు గన్ మెన్ గోపీ పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

# పేదల కోసమె కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ఏ ఊరిలో సమస్యలు లేకుండా పనులు,
మొండ్యాల తోగుకు ప్రగతి వెలుగు
సీతక్కతొ సమస్యలను మొర పెట్టుకున్న గొత్తెకోయలు ,
గూడెంను సందర్సించిన మంత్రి హమి ఇచ్చెను,
అభివృద్ధి పనులు కలెక్టర్ చూస్తారు.
ఇకనుంచి ఈగూడెంలొ సమస్యలు ఉండవు.





**తాడ్వాయి ప్రభాతవార్త (ఏప్రిల్ 12)** పేదలకోసమె కాంగ్రేసు ప్రభుత్వం పనిచేస్తుంది .పేదల కడుపు నింపడానికే సన్నబియ్యపథకం ప్రారంబించిందన్నారు .కాంగ్రేసు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అమలవుతున్న విదానంతొ ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారన్నారు. తాడ్వాయికి సమీపం లొ ఉంటున్న మొండ్యాలతోగులొ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు మంత్రి సీతక్క అన్నారు బతుకుతెరువు కోసం పొరుగురాష్టం నుంచి వచ్చిన గొత్తిగిరిజనులు ఇబ్బంది పడకుండా చూసుకోవడం కాంగ్రేసు ప్రభుత్వ లక్షమనితెలిపారు. తాడ్వాయికి ప్రదానరోడ్ కు సమీపంలొ ఉన్న మొండ్యాలతోగు లొ పలురకాలు పనులు మాదృష్టికి తెచ్చారని తెలిపారు, గొత్తెకోయ గిరిజనులకు తాగునీల్లకోసం బోరునిర్మాణం, వెలుతురు కోసం సోలార్ లైట్లు, తాగునీల్లసౌకర్యం ఇంటికోనల్లా ఏర్పాటు ఉంటుంది. అప్పుడు ఈగూడెంవాసులు నీల్లకు వాగుకు వెల్లిప్రమాదాల బారిన పడ కుండా ఉంటుందన్నారు. వర్షాకాలు వాగుబాగా ఉదృతంగా ప్రవహిస్తుంది. వాగువద్దకు వెద్దవద్దని సూచించారు. పిల్లలు చదువుకునేందుకు అంగన్ వాడీకేంద్రం, నెలకొల్పుతాము. ఇక ఈగూడెం లొ సమస్యలు లేకుండా చర్యలు చేపడుతామని అన్నారు. కలెక్టర్ దివాకర్ టి ఎస్ చూస్తారని, సూచించారు. ప్రభుత్వం అందించే సన్నబియ్యంతొ ఆరోగ్యంగా ఉంటారన్నారు. గొత్తెకోయగూడెం రోడ్డుకు పక్కనె ఉన్నందున సమస్యలు తొందరగా పరిస్కారం అవుతాయన్నారు. మొండ్యాలతోగు అభివృద్ధి పథంలొ కనిపిస్తుందన్నారు. మంత్రివెంబడి ఆయాశాఖలు అధికారులు, పోలీసు అధికారులు, డిపీ ఆర్వో ఉన్నారు. ఈగూడెంలోని పిల్లలు బాగా చదువుకోని విద్యావంతులు కావాలని మంత్రిసీతక్క ఆకాంక్షి ంచారు. అంత ే కాకుండా పనులను అధికారులు త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు. గొత్తెలతొకలసి మంత్రిసీతక్క, కలెక్టర్ అధికారులు సహపంక్తిబోజనం చేశారు. ములుగు డి ఎస్పీరవిందర్, గ్రందాలయ చేర్మెన్ రవిచందర్, కాంగ్రేసుపార్టి మండల అద్యక్షులు బొల్లుదేవెందర్ ముదిరాజ్, మండల నాయకులు పాకసాంబయ్య, సిద్దిరెడ్డి, పాకరాజేందర్ జగథీష్,మేడారం ట్రస్టుబోర్డు చేర్మెన్ ,సీనియర్ నాకుడు లచ్చుపటేల్ ,

# ఘనంగా వీరహనుమాన్ శోభ యాత్ర

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త** శనివారం విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ మహానగర్ వీర హనుమాన్ విజయాత్ర బైక్ ర్యాలీలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొన్నారు. ఈ విజయయాత్ర మహా బైక్ ర్యాలీ కార్యక్రమానికి చాముండేశ్వరి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ కృష్ణా చాముండేశ్వరి మహర్షి గారు పాల్గొని ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ శ్రేణులతో పాటు బిజెపి నాయకులు అలాగే పెద్ద ఎత్తున బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

నర్సంపేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



పోచమ్మ కాలనీకి చెందినటువంటి పోలబోయిన ఆగమ్మ ఆకస్మికత మృతిచెందడంతో పదవ వార్డు మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్‌తో పాటు తదితర నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఎదురబోయిన రామస్వామి, మామిడాల బిక్షపతి, వలుస సత్యనారాయణ, పస్తం ఎల్లస్వామి, వలుస ఆదినారాయణ, జక్కు రవీందర్, పస్తం కృష్ణ ఆరెపెల్లి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

చెన్నారావుపేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



చిన్నారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం ఇవ్వడం ద్వారానే వారు ఆరోగ్యవంతులుగా ఉంటారని హెల్త్ సూపర్‌వైజర్ సువార్త అన్నారు. ఈ మేరకు మండలంలోని కట్టయ్యపల్లి అంగన్‌వాడి కేంద్రంలో శనివారం చిన్నారులకు అన్నప్రసాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు నెలలు వయసున్న చిన్నారులకు అన్నప్రాసన అందించారు. అనంతరం పౌష్టికాహారం పరిశుభ్రత ఆరోగ్యంపై వారికి అవగాహన కల్పించారు. అంగన్‌వాడి టీచర్ ఈగ మంజుల, బండారి విజయ, ఏఎన్ఎం మంజులరాణి, అంగన్‌వాడి సిబ్బంది కేతమ్మ, ఆశా కార్యకర్తలు విజయ, పద్మవతి, భద్రమ్మ, రేణుక, చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

చెన్నారావుపేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



హనుమాన్ జయంతి వేడుకలు శనివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. జయంతిని పురస్కరించుకొని గ్రామాల్లోని హనుమాన్ దేవాలయాల వద్ద భక్తులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. చెన్నారావుపేటలోని సీతారామాంజనేయస్వామి ఆలయం వద్ద హనుమంతుడి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. అలాగే స్వాములంతా దీక్షలో ఉండి హనుమంతుడికి ప్రత్యేక పూజలు మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే జై హనుమాన్ అంటూ నినాదాలు ఇస్తూ వారంతా భక్తి గీతాలను ఆలపించారు.

## ఖాదర్‌పేటలో సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణి

చెన్నారావుపేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును పంపిణి చేశారు. గ్రామానికి చెందిన సింగిరెడ్డి ప్రతాప్ ఇటీవలే అనారోగ్యానికి గురయ్యారు. ఆర్థిక ఇబ్బందులతో ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.23వేలు మంజూరి అయింది. అట్టి చెక్కును గ్రామ పార్టీ అధ్యక్షుడు గూడ మహేందర్ కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఉప్పుల దేవేందర్, చాపల మధూకర్, పెంతల రాజు, చెవ్వ యాదగిరి, చెట్టి రవి, కొనకటి కుమారస్వామి, దామెరుప్పుల రాజ్‌కుమార్, మేడిద అశోక్, పెండ్లి రాజు, కూస సాయిబాబ, తదితరులు ఉన్నారు.

## లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్రకి తరలిరావాలి

### ధర్మసమాజ్ పార్టీ మంథని నియోజకవర్గం ఇంచార్జ్ చిట్యాల శ్రీనివాస్

కాటారం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



బీసీ, ఎస్సీ , ఎస్టీ జేఏసీ మరియు ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ లో ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా డా.విశారదన్ మహారాజ్ చేపడుతున్న లక్ష కిలోమీటర్ల మా భూమి రథ యాత్ర కి మంథని నియోజక వర్గం లో ఉన్న బహుజనులు, అగ్ర కుల ప్రజాస్వామ్య వాదులు భారీగా తరలి రావాలని ధర్మ సమాజ్ పార్టీ మంథని నియోజక వర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే చిట్యాల శ్రీనివాస్ మరియు కాటారం మండల అధ్యక్షుడు కొరాళ్ళ శ్యామ్ లు శనివారం పిలుపునిచ్చారు. ఈ మేరకు అందుకు సంబంధించిన ప్రతులను వారు ఆవిష్కరింపజేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బొల్లి సురేష్, మంతెన రవీందర్, డీస్పీ నాయకులు కోరాళ్ళ శ్రీకాంత్, మల్లేష్, తరుణ్ తది తరులు పాల్గొన్నారు.

## నేడు గ్రామపంచాయతీ భవన ప్రారంభం..

కాటారం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

నేడు ఆదివారం ఉదయం 10 గంటలకు కాటారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్ధిల్ల శ్రీధర్ బాబు ప్రారంభించనున్నారని ప్రత్యేక అధికారి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఇట్టి కార్యక్రమానికి అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నట్టు ప్రకటించారు.

## అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం

### గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్‌ను నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

కాటారం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

కాటారం మండలం ధన్వాడ, శంకరంపల్లి, రేగులగూడెం, దామెరకుంట, మద్దులపల్లి గ్రామలలో ఏఐసీసీ, టీపీసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచన మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.అనంతరం గ్రామ వీధుల్లో తిరుగుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివరించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతు.. మహాత్మాగాంధీ , అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించు కుందాం అన్నారు. ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం మీద కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, డిసీసీ ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, రేగుల గూడెం మాజీ సర్పంచ్ నవీన్ రావు, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, యూత్ కాంగ్రెస్ కాటారం మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్, అయిత శకుంతల కామిడీ వెంకటరెడ్డి, చీమల రాజు, కొట్టే ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీపాద రావు వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు దండు రమేష్ పిలుపు

మల్హర్ రావు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



మంథని నియోజకవర్గ ప్రాంత, ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు తపించి చివరికి తన ప్రాణాలను సహితం త్యాగం చేసిన మహనీయులు పెద్దాయన మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ కీ. శే. స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 26 వర్ధంతి నేడు ఆదివారం జరుపుకుంటున్న సందర్భంగా వారికి ఘన నివాలులు అర్పించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మరియు అభిమానులకు జిల్లా డిసిసి ఎస్ సి విభాగం చైర్మన్ దండు రమేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దండు రమేష్ మాట్లాడుతూ మంథని నియోజకవర్గ ప్రాంత ప్రజలకు శ్రీపాదరావు ఏమైతే చేయాలని కలలు కన్నారో..ప్రజలకు శ్రీపాదరావుఆశయాలను సజీవంగా ఉండేలా వారి వారసులైన రాష్ట్ర ఐటీ,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,దుద్దిళ్ల శ్రీను బాబు నేను సహితం అంటూ అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి తండ్రి చూపిన బాటలో (ప్రజా సేవలో) నిమగ్నమై సేవచేస్తున్న తీరు చూస్తే వారి సేవలను కొనియాడక తప్పదు అని అన్నారు. మంథని ప్రాంత ప్రజలు ఒక్క ఓటు వేస్తే దుద్దిళ్ల కుటుంభం నుండి ఇద్దరు వ్యక్తులు శ్రీధర్ బాబు,శ్రీను బాబు ఇద్దరు ప్రజాసేవ చేస్తున్నారు అని సామాన్యులు కూడా ఆనందభాష్పలతో ఆ పెద్దాయన ఉండి ఉంటే కొడుకులను చూసి ఎంత మురిసి పోయేవారొకదా..అంటూమంథని ప్రజలు ముచ్చటించు కుంటున్నరు అని దండు రమేష్ అన్నారు.

## మంత్రి సీతక్క చేతుల మీదుగా "కన్నవారి కన్నీటి పాట" సిడి ఆవిష్కరణ

### సామాజ చైతన్యానికి సామాజిక గీతాలను ఎంతో అవసరం !! సీతక్క

ములుగు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :



ములుగు మండలం రాయిని గూడెం గ్రామంలో ఈరోజు జిల్లా కలెక్టర్ మరియు పంచాయతీ రాజ్ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా "కన్నవారి కన్నీటి పాట" సిడి ని ఆవిష్కరించడం జరిగింది. మంత్రి సీతక్క మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో అంతరిస్తున్న మానవ సంబంధాలను ప్రతి వ్యక్తి గుర్తించుకోవాల్సి న అవసరం ఉందనీ, దానికి ఇలాంటి పాటలు ఎంతో దోహదపడతాయనీ!! ఈ పాట చేసిన బృందానికి ధన్యవాదాలు అన్నారు.!! యువ రచయిత పుల్లూరి సమ్మయ్య రచించిన "కన్నవారి కన్నీటి పాట"ను ట్రెండింగ్ ఫిమేల్ సింగర్ సంధ్య కొయ్యడ ఆలపించారు. రచయిత మాట్లాడుతూ ఇలాంటి సామాజిక గీతం చేయడం మా బాధ్యత అని ప్రజలు సహకరిస్తే మరెన్నో పాటలు చేస్తామని తెలియజేశారు. !!! రచయిత పుల్లూరి సమ్మయ్య, గాయని సంధ్య కోయడ, కళాకారుల సంఘం అధ్యక్షులు గోల్కొండ బుచ్చన్న, రాగుల శంకర్, రేలా కుమార్, ప్రొడ్యూసర్ దేవేందర్ నాయక్, మార్త రవి, ఎండి రహీమోదీన్, ఈర్ల సాగర్, రాగుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 14 వరకు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ

### కాటారం ఎంపీడీవో అడ్డూరి బాబు

కాటారం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



ప్రజాపాలన సేవా కేంద్రం మండల ప్రజా పరిషత్ కాటారంలో 14 వరకు రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరించబడునని కాటారం ఎంపీడీవో అడ్డూరి బాబు శనివారం తెలిపారు. ప్రభుత్వ సెలవు రోజులలో కూడా దరఖాస్తులు స్వీకరించబడునని ఎంపీడీవో తెలిపారు. కావున రాజీవ్ యువ వికాసం కు దరఖాస్తు చేసుకున్న వారంతా ఎంపీడీవో కార్యాలయంలో 14వ తేదీలోగా దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు.

## పోలీసుల పరిశీలనలో బిఆర్ఎస్ సభకు అనుమతి..

### బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు నిబంధనలు..

### వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీతి సింగ్

*ఎల్కతుర్తి ఏప్రిల్ 12 ప్రభాతవా*

బ్రిఆరెస్ పార్టీ రజతోత్సవ సభ నిర్వహణకు అనుమతి కోరుతూ సభా నిర్వహకులు గత నెల మార్చ్ 28 తేదిన వరంగల్ కమిషనరేట్ పోలీసులకు దరఖాస్తు చేసుకున్నారు. కొన్ని రోజుల క్రితం ఈ నెల 27న ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో భద్రత ఏర్పాట్లతో పాటు, ట్రాఫిక్ సమస్యలు సభకు హాజరయ్యే ప్రజలు ఇతర ప్రాంతాలను నుండి తరలి వచ్చే వాహనాలు పార్కింగ్ స్థలాల ఏర్పాట్లు, సభ జరిగే ప్రాంతం విస్తీర్ణంకు సంబంధించిన వివరాలను సమర్పించాలని నిర్ధిష్టమైన ఫార్మాట్‌ను బిఆర్ఎస్ నాయకులకు అందజేసారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు వరంగల్ పోలీస్ శాఖ అడిగిన సమచారాన్ని ఇవ్వకుండా, వరంగల్ సభకు అనుమతి ఇవాల్సిందిగా కోరుతూ బిఆర్ఎస్ నాయకత్వం ఈ నెల 9వ తేదిన హైకోర్టులో దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఈ క్రమంలో వరంగల్ పోలీస్ శాఖ కోరిన సమాచారాన్ని బిఆర్ఎస్ నాయకులు న్యాయస్థానం సూచన మేరకు ఈ నెల 10 ఆర్ధరాత్రి వరంగల్ కమిషనరేట్ పోలీసులకు అందజేసారు. బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ అనుమతి కొరకు చేసుకున్న దరఖాస్తు ప్రస్తుతం పోలీసుల పరిశీలనలో వుందని కమీషనర్ ఓ ప్రకటన విడుదల చేశారు.







## రామప్పను సందర్శించిన విదేశీయులు

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని శనివారం స్వీడన్ దేశానికి చెందిన లుకాస్,



అలెక్స్, మార్టిన్, జోహన్ లు కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రామలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు వారికి అందించారు. అనంతరం టూరిజం గైడ్ తాడబోయిన వెంకటేష్ ద్వారా ఆలయ చరిత్ర, కట్టడం, శిల్పకళా నైపుణ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. రామప్ప కట్టడం చాలా అద్భుతమని, శిల్పాలు చాలా అందంగా ఉన్నాయని, ఇక్కడి వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉందని, రామప్ప చెరువు, ప్రకృతి అందాలు అమోఘమని కొనియాడారు. అనంతరం రామప్ప చెరువును తిలకించారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కొండా సురేఖ

### 19, 24 డివిజన్ లలో సి సి రోడ్ లు, డ్రైన్ లకు శంకుస్థాపనలు....

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వరంగల్ (తూర్పు) నియోజక వర్గ బల్దియా పరిధి 19వ డివిజన్ భగత్ సింగ్ నగర్ బల్దియా ఆధ్వర్యంలో రూ.33 లక్షల స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో చేపట్టనున్న సి సి రోడ్డు, పైపులైన్, డ్రైన్ నిర్మాణం తో పాటు 24 వ డివిజన్ లోని షేర్ పుర పాఠక్ మేహాల్లా లో రూ.20 స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో చేపట్టనున్న సి సి రోడ్డు,డ్రైన్స్ నిర్మాణానికి శనివారం రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ మంత్రి వర్యులు శ్రీమతి కొండ సురేఖ శంకుస్థాపన లు చేశారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే లతో పాటు కార్పొరేటర్లు ఓని స్వర్ణలత భాస్కర్, రమా తేజస్వి శిరీష్ , చింతాకుల అనిల్ కుమార్, స్థానిక నాయకులు మబ్బు ప్రవీణ్, మీసాల ప్రకాష్ పాల్గొన్నారు.



# దళారు వ్యవస్థను నిర్మూలనకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు

### .రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలనేదే ప్రభుత్వ ధ్యేయం

### కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి

### పేదలకు కడుపునిండా భోజనం అందించేందుకే సన్న బియ్యం పథకం

### మహిళా సంఘాలకి బస్సుల నిర్వహణ బాధ్యతలు

### మండలానికి మూడు బస్సుల మంజూరి

### ధాన్యం కొనుగోలు కేంద్రాలు పారదర్శకంగా నిర్వహించాలి.

### జిల్లా కలెక్టర్ సత్య శారద, డిఆర్డివో కౌసల్యాదేవి ల సహకారం మరువలేనిది.

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ సత్య శారద.

*వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త :*

దళారి వ్యవస్థ నిర్మూలించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యమని అందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు పక్షపాతిగా పనిచేస్తున్నారని వర్ధన్నపేట శాసనసభ్యులు కె. ఆర్. నాగరాజు అన్నారు. శనివారం వర్ధన్నపేట మండలం ఇల్లంద, దమ్మన్నపేట గ్రామాల్లో మహిళ సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి డిఆర్డిఓ కౌసల్యదేవిలతో కలిసి ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా కొనుగోలు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైతులను వ్యవసాయంలో మరింత ప్రోత్సహించడానికే ప్రభుత్వం రూ 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు కలిగిన మెరుగైన ప్యాడి క్లీనర్ లను ఏర్పాటు చేయాలని జిల్లా అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళగానే వెనువెంటనే జిల్లా కలెక్టర్ సత్య శారద డిఆర్డిఓ కౌసల్యాదేవి స్పందించి రైతుల సౌకర్యార్థం ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు కలిగిన పెద్ద ప్యాడి క్లీనర్ లను అందుబాటులో ఉంచేందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద డిఆర్డిఓ కౌసల్యాదేవి అందించిన సహకారం చేసిన కృషిని మరువలేనిదని ప్రశంసించారు. మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలనే సంకల్పంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వడ్డీ రుణాలను అందించడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా బస్సుల నిర్వహణ బాధ్యత మహిళా సంఘాలకు ఇవ్వడం జరిగిందని అందులో భాగంగానే వర్ధన్నపేట మండలానికి కూడా మూడు ఆర్టీసీ బస్సులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, డి.ఆర్డిఓ కౌసల్య దేవి, ఆర్డిఓ, డిఆర్డిఎ ఏపీడి రేణుకాదేవి అయినవోలు దేవస్థానం కమిటీ చైర్మన్ కమ్మగాని ప్రభాకర్ ఇల్లంద మార్కెట్, ఐనవోలు దేవస్థానం డైరెక్టర్లు కళ్యాణ దేవేందర్ తహసీల్దార్ విజయసాగర్, ఎంపీడీఓ వెంకటరమణ, డిపిఎం భవాని ఏపీఎం వేణు సీసీలు గోలి కొమురయ్య మార్కెట్ చైర్మన్ వెంకటయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజీ రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భానుప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రామారావు మండల సమైక్య అధ్యక్షురాలు అరుణ ఇల్లంద గ్రామైక్య సంఘాల అధ్యక్షులు భాను నజీమా సహిదా స్వప్న వివో ఏలు కత్తి స్రవంతి తక్కలపల్లి శోభ రమ పద్మ నిర్వాకులు మార్కెట్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన వర్ధన్నపేట మండల ప్రతినిధులు వర్ధన్నపేట మండలం ఇల్లంద వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో ఏర్పాటుచేసిన సెర్ప్ (ఐకెపి) వరి ధాన్యం కొనుగోలు ప్రారంభోత్సవం శనివారం స్థానిక ఎమ్మెల్యే నాగరాజ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి డిఆర్డిఏ పిడి కౌసల్య దేవి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఇల్లంద తుంగభద్ర వివో, మండల సమైక్య, ఓరుగల్లు మహా సమైక్య అధ్యక్షురాలు ఎడ్ల అరుణ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా పక్షపాతిగా అధికారంలోకి రాగానే వడ్డీ లేని రుణాలను అందించడమే కాకుండా న్యూ ఎంటర్ప్రైజెస్, ఫుడ్ ప్రాసెస్ యూనిట్లను ఏర్పాటు చేయించుటకు ఆర్థిక తోడ్పాటు అందించారన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బస్సుల నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాల మండల సమైక్యలకు అప్పగించడం పట్ల యావత్ తెలంగాణ మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసి అన్ని విధాల ఆదుకొనుటకు సహకరిస్తున్న శాసనసభ్యులు, మంత్రులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా అధికారులకు ఈ సందర్భంగా వర్ధన్నపేట మండలం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆమె తెలిపారు.పేదలకు కడుపునిండా భోజనం అందించడానికే సన్న బియ్యం పథకం వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట దమ్మన్నపేట గ్రామంలో సెర్ప్ (ఐకెపి) వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని డిఆర్డిఓ డిఆర్డిఓ కౌసల్య దేవి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణలతో కలిసి ప్రారంభించారు అనంతరం తెల్లరేషన్ కార్డ్ దారు మెరుగు రాధికరమేష్ ఇంట్లో ప్రభుత్వం పంపిణీ చేసిన సన్నబియ్యంతో వండిన భోజనాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి సహా పంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి కడుపునిండా భోజనం అందించాలనే సంకల్పంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ సన్న బియ్యం పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వివిధ విభాగాల మండల అధికారులు ఉద్యోగులు మహిళా సంఘాల ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## జనగామ వార్త

# దళారులను నమ్మి మోసపోవద్దు

***బచ్చన్నపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :***

రైతులు క ష్టపడి పండించిన పంటను ద ళారుల చేతుల్లో పెట్టి మోసపోవద్దని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ నల్లనాగుల శ్వేత వెంకటాచారి, జనగామ జిల్లా సహకార జిల్లా అధికారి రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొన్నె, రామచంద్రపురం, ఇటుకాలపల్లి గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులు దళారులను నమ్మి తక్కువ ధరకే ధాన్యాన్ని విక్రయించవద్దని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు నేరుగా ధాన్యా న్ని తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. రైతులను మోసగిస్తే దళారులపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆయా కార్యక్రమాల్లో పిఎసిఎస్ చైర్మెన్ పులిగిల్ల పుర్ణచందర్, సిద్దేశ్వర దేవస్థానం చైర్మెన్ ఆముదాల మల్లారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మద్దికుంట రాధరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ బేజాడి సిద్దులు, తాడిచెట్టు యాదమ్మ, సహకాల సంఘం జిల్లా జూనియర్ అసిస్టెంట్ సంతోష్, పిఎసిఎస్ సిఇవో కాసా బాలస్వామి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో కళాశాలల బంద్

***జనగామ టౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :***



పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ ని వెంటనే విడుదల చేయాలని చెప్పి గత కొన్ని రోజులుగా విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని విద్యార్థి జేఏసీ కన్వీనర్ పిట్టల సురేష్ తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోవడాన్ని నిరసిస్తూ శనివారం జనగామ జిల్లాకేంద్రంలోని డిగ్రీ కళాశాలల బంద్‌కు పిలుపునివ్వగా కొన్ని కళాశాలలో స్వచ్ఛందంగా బంద్‌ను పాటించినట్లు ఆయన తెలిపారు.మరికొన్ని కళాశాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బైకాట్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ ని విడుదల చేయాలని లేకుంటే ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో టీజీవీపీ జిల్లా కార్యదర్శి తుంగ కౌశిక్, పట్టణ అధ్యక్షులు వెంపటి అజయ్, పట్టణ కార్యదర్శి కాగితాల అజయ్, దినేష్ సాయి, వినయ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రానున్నది బీజేపీ ప్రభుత్వమే

***నర్మెట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :***



తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వమని, కాషాయ జెండా ఎగరడం ఖాయమని పార్టీ మండల శాఖ కన్వీనర్ అనిల్ కుమార్ అన్నారు. పార్టీ జెండాను ఆవిష్కరించి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి గ్రామ చెరువు బస్తీ చేలో కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఆరోగ్య కేంద్రాలను అంగన్‌వాడి కేంద్రాలను రేషన్ షాపులను సందర్శించారు. గ్రామపంచాయతీలకు 90శాతం నిధులు ఉచిత బియ్యం ఒక్కొక్కరికి ఐదుకిలోలు పలు సంక్షేమ పథకాలను అందిస్తున్నది కేంద్ర ప్రభుత్వమేనని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్టు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో తగిన రీతిలో బుద్ధి చెప్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు జహంగీర్, చెవుల రాజు, మల్లేష్, పెండ్లి శివ, మెతుకు సిద్ధులు, ప్రదీప్, మధు, అనిల్, రాకేష్, శ్రీకాంత్, సుధాకర్, కరుణాకర్, సంపత్, రవి, వెంకటేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

***తరిగొప్పుల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :***

తరిగొప్పులమండల పరిధిలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన గానబోయిన అనిత తల్లి గానబోయిన లక్ష్మి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. ఈవిషయం తెలుసుకున్న 2007-08 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి చిన్ననాటి స్నేహితులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 20వేలు ఆర్థిక సహాయం శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అమిరిశెట్టి వినయ్, నాగపూరి కిషన్, దిండిగాల కార్తిక్, శ్రావణ్, రమా జ్యోతి, జయంతి, రాధిక, వసంత తదితరులు పాల్గొన్నారు.



## బారాస పార్టీ రజతోత్సవ సభ గోడ పత్రిక ఆవిష్కరణ

***తరిగొప్పుల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :***



ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల ఏప్రిల్ 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరగబోయే బారాస రజతోత్సవ బహిరంగ సభ గోడపత్రికను మండల అధ్యక్షుడు పింగళి జగన్మోహన్‌రెడ్డి శనివారం ప్రధాన కూడలిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగన్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ రజతోత్సవ సభకు మండలంలోని వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు స్వచ్ఛందంగా భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అధికార ప్రతినిధి చిలువేరు లింగం, ప్రభుదాస్ రాజేశ్వర గౌడ్ , సంజీవ, రాజారాం, జుమ్లాల్, రామరాజు, కుమార్, కిష్టయ్య, కొమురయ్య, సత్తయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని పరిరక్షించండి

***బచ్చన్నపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :***



రాజ్యాంగాన్ని పరిరక్షించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి పిన్నింటి కావ్యరెడ్డి అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి కావ్యరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకలబాల్ రెడ్డితో కలిసి జై బాపూజీ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం, ఇటుకాలపల్లి, నారాయణపురం గ్రామాలలో రాజ్యాంగాన్ని పరిరక్షించండి, ప్రజా స్వామ్యాన్ని కాపాడండి అని స్థానిక ప్రజలకు కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫాసిస్ట్ విధానాలను పాటిస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఎప్పుడు రాజ్యాంగంపై దాడి చేస్తూనే ఉన్నారని అన్నారు. సావర్కర్, గోలవాల్కర్ వారసులుగా రాజ్యాంగం పై అంబేద్కర్ పై దాడిని కొనసాగిస్తూనే ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మాసపేట రవిందర్ రెడ్డి, అల్వాల ఎల్లయ్య, జంగిటి విధ్యానాద్, ఎద్దు హరీష్, జిల్లా సందీప్, కొండ హరికృష్ణ, శ్రీనివాస్, మహత్మచారి, దాచపల్లి అశోక్, పరిదే శ్రీనివాస్, నీల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ మహాసభను జయప్రదం చేయాలి

***నర్మెట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :***



బీఆర్ఎస్‌పార్టీ రజతోత్సవ మహాసభను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షులు చింతకింది సురేష్ అన్నారు. మండలకేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి శనివారం వాల్‌పోస్టర్ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో విజయ దుందిబితో గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని, కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని తెలిపారు. ఈనెల 27న నిర్వహించే రజతోత్సవ మహాసభకు భారీగా ప్రజలను తరలించాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి మండలాలకు కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తేజావత్ గోవర్ధన్, ఎండి గౌస్, కమలాకర్ రెడ్డి, ఆగిరెడ్డి, రాజలింగం, పిట్టల రాజు, ప్రజ్ఞాపురం, అంజయ్య, సుధాకర్, నక్కల రవి, కొన్ని చంద్రయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, సత్యనారాయణ రాజు, సాయిలు, సిద్దులు, కృష్ణ లక్ష్మీనారాయణ, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని కలిసిన దళిత ప్రజా సంఘాల జెపసి ప్రతినిధి బృందం

***నర్సంపేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త***

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్వగృహంలో దళిత ప్రజా సంఘాల జేఏసీ ప్రతినిధి బృందం కలిశారు. ప్రపంచ మేదావి డా. బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమం దళిత ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరుగు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని ఆహ్వానించారు. ప్రతినిధి బృందంతో నేను వస్తున్నాను అని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలోని అసమానతల తొలగింపు కోసం పోరాడిన మహనీయుడు డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతోత్సవ కార్యక్రమాన్ని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల జేఏసి ప్రతినిధులు, డా. గద్ద వెంకటేశ్వర్లు కల్లెపెల్లి ప్రణయ్‌దీప్, బొట్ల నరేష్, శనిగరం రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

నర్సంపేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

మండలంలోని జిజిఆర్‌పల్లి గ్రామంలో రజతోత్సవ సభను జయప్రదం చేయాలని గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ క్లస్టర్ ఇంచార్జి న్యాయవాది మోటూరి రవి మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వములో పార్టీని స్థాపించి 25 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ సభను పార్టీ ఏర్పాటు చేస్తుందని ఈ సభకు అందరు కదిలి జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్టీని ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి 10ఏళ్ల



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడిన పార్టీ మన బీఆర్ఎస్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుత్తురు కోమల రమేష్, మాజీ ఎంపిటిసి బండారి శ్రీలత-రమేష్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పురాణి రవీందర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు అల్లి రవియాదవ సంఘం అధ్యక్షుడు తుత్తురు సాంబయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పత్తి కుమారస్వామి, మండల నాయకుడు కత్తుల కుమారస్వామి, గురిజాల గౌడ సంఘం అధ్యక్షుడు మంచిక దేవేందర్, దుగ్గొండి, మండల యూత్ నాయకులు బానోతు జైకుమార్, గురిజాల ఎస్ఎంసీ మాజీ చైర్మన్ కొమ్ము రవి, తుత్తురు దేవేందర్, మూలం రాజు, జక్కుల అనిల్; మంద బాలయ్య, బర్ల కుమారస్వామి, జక్కుల కనకయ్య, పురాని ఎల్లయ్య, మూలం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు 25వేల నష్టపరిహారం అందించాలి

ఖానాపురం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

ఇటీవల కురిసిన ఈదురుగాలి వర్షంతో పంట దెబ్బతిన రైతులకు ఎకరాకు రూ. 25వేల నష్టపరిహారం అందించాలని ఖానాపురం మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్‌లు అన్నారు. ఖానాపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో అకాల వర్షాలతో రైతులు పంటలు నష్టపోయిన దీన అవస్థలో ఉన్నారని అన్నారు. మండలంలో కురిసిన వర్షాలకు పంటలు పూర్తిగా 50 శాతం దెబ్బతిన్నాయని కొన్ని శివారులలో పాక్షికంగాద ఎబ్బతిన్నాయని అన్నారు. రైతుల ఆపద అంటే ప్రతిపక్షంలో ఉన్న నాయకుడు పెద్ది స్పందిస్తే అధికార పక్షం మొద్దు నిద్రలో ఉండటం విడ్డూరంగా తయారైందని, రైతులకు ఆపద ఉంటే స్థానిక ఎమ్మెల్యే ఫంక్షన్లకు శంకుస్థాపనలకు పోతున్నాడే తప్పా రైతును పట్టించుకున్న పాపాన పోవడం లేదని మండిపడ్డారు. వర్షాలు పడి మూడు రోజులు కావస్తున్న రైతులపై కనీసం జాలి చూపకుండా అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం చూస్తుంటే వీరు రైతులకు ఏ పార్టీ ఉద్దరిస్తారో అర్థమవుతుంది. మండలంలో ఇంత పెద్ద ఎత్తున పంటలు నష్టం జరిగితే



స్థానిక అధికార పార్టీ నాయకులు కనీసం ఎమ్మెల్యేను తీసుకురాకపోవడం సిగ్గుచేటన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ శాఖా అధికారులు క్షేత్రస్థాయిలో నష్టపోయిన పంటలను పరిశీలించకపోవడం ఏంటని ప్రశ్నించారు. మండలంలో సుమారు పదివేల ఎకరాల్లో నష్టం జరిగితే స్థానిక వ్యవసాయ అధికారి కేవలం 145 ఎకరాలు మాత్రమే నష్టం వాటిల్లిందని నివేదిక ప్రభుత్వానికి ఇవ్వడం ఎంతవరకు సమంజసమని దీన్ని అధికార పార్టీ నాయకులు, స్థానిక ఎమ్మెల్యే సమర్ధించి ప్రభుత్వానికి నివేదిక పంపారా దీనిపై రైతులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలో నియోజకవర్గంలో ప్రజాపాలన అంటూనే సబ్బండ వర్గాలను గాలికి వదిలేస్తున్న దౌర్భాగ్యపు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మండిపడ్డారు. ప్రస్తుతం మండలంలో వ్యవసాయ శాఖ అధికారులు జాడ ఎక్కడుందో అంతుపట్టడం లేదని స్వయానా అధికార పార్టీకి సంబంధించిన రైతులే మాట్లాడుతున్న పరిస్థితి మండలంలో కనిపిస్తున్నాయి. రైతులందరు వర్షాలతో పంటలు నష్టపోయాయని వ్యవసాయ శాఖ సంబంధించిన గ్రూపులలో ఫోటోలు పెడితే వ్యవసాయ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే సరైన నివేదిక తయారు చేసి పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారాన్ని అందించాలని వారు డిమాండ్ చేశారు. లేనట్లయితే బిఆర్ఎస్ పక్షాన రైతు ఉద్యమాలు తప్పవని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామ సహాయం ఉపేందర్‌రెడ్డి, సొసైటి డైరెక్టర్ ఆబోతు అశోక్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్, బంధారపు శ్రీనివాస్, తేజావత్ బాలునాయక్, ఏపురి వెంకన్న నాయకులు రెడ్డి, నాగార్జునరెడ్డి, కోరె సుధాకర్, బొప్పిడి పూర్ణంచందర్‌రావు, బుస అశోక్, గోవింద రాంబాబు, బోడపులునాయక్, నీలారపు రమేష్, పోతురాజు కరుణాకర్, మర్రి రామస్వామి, కోరె రాము, గొడిశాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# గావ్ చలో- బస్తీ చలో అభియాన్ కార్యక్రమం ప్రారంభం

**-కేంద్ర ప్రభుత్వం పథకాలపై ప్రజలకు అవగాహన**

**-హాజరైన మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు**

నల్లబెల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గావ్ చలో బస్తీ చలో కార్యక్రమాన్ని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్‌గౌడ్ అధ్యక్షతన ముచ్చింపుల గ్రామ బూత్ అధ్యక్షులు ఊటుకూరి చిరంజీవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు విచ్చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో హనుమాన్ దేవాలయాన్ని సందర్శించి దేవాలయ పరిసర ప్రాంతాల్లో శుద్ధి చేయడం జరిగింది. గ్రామంలో నిరుపయోగంగా ఉన్నటువంటి పల్లెదావకాన, ఉపయోగానికి రాని గ్రామపంచాయతీని సందర్శించారు. గ్రామంలోని కార్యకర్తలతో ప్రతి ఒక్క గల్లి గల్లి తిరిగి సందర్శించడం జరిగింది. గ్రామంలో ముఖ్యమైన కూడలిలో మహిళలో గ్రామ పెద్దలతో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా లబ్ది పొందిన లబ్దిదారుల కుటుంబాలను కలిసి కేంద్రం ఇచ్చినటువంటి పథకాల గురించి వివరించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ధర్మారావు మాట్లాడుతూ గత 45 ఏళ్ల ప్రయాణంలో కార్యకర్తల త్యాగం శ్రమ సేవ భావంతో బిజెపి ప్రజల విశ్వాసాన్ని చూరగొందని, ఈ ప్రయాణంలో ఆరు సంవత్సరాలు అటల్ బీహార్ వాజ్పేయి నేతృత్వంలో ఆ తర్వాత గత 11 సంవత్సరాలుగా నరేంద్రమోడి శక్తివంతమైన నాయకత్వంలోని ఏర్పడ్డ బిజెపి ప్రభుత్వాలు దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ ప్రపంచ వేదికలపై దేశ ప్రతిష్టను అనుమడింప చేస్తారన్నారు. తెలంగాణ అభివృద్ధికి మోడి ప్రభుత్వం ఘనంగా కృషి చేస్తుందని రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభించడం ద్వారా రాష్ట్ర రైతులకు ఎరువుల కొరత లేకుండా చూశారు. రాష్ట్ర రైతంగానికి అవసరమైన



ఎరువులు విత్తనాలు యాంత్రీకరణ మద్దతు ధర కిసాన్ సమ్మాన్ నిధి సాయం బీమా రుణాలు అందుబాటులోకి తీసుకువచ్చి వ్యవసాయ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు. గత 11 ఏళ్లలో మోడి ప్రభుత్వం 10 లక్షల కోట్ల రూపాయలు తెలంగాణ అభివృద్ధికి సంక్షేమానికి వెచ్చించిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, నియోజకవర్గ కంటెస్టెడ్ అభ్యర్థి కమ్ముంపాటి పుల్లారావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు వడ్డెపల్లి నరసింహరాములు, గొట్టికొప్పుల రాంబాబు, జిల్లా కార్యదర్శి తడుక అశోక్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ రామచందర్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్లు బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం అంజనేయులు నల్లబెల్లి మండల నాయకులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## పూలే అంబేద్కర్ స్ఫూర్తితో కులవివక్షతపై ప్రతిఘటన పోరాటాలు

**-వరంగల్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్**

నర్సంపేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



నేటి ఆధునిక యుగంలో కూడా గ్రామ సీమల్లో కుల వివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని కులవివక్షతపై ఏప్రిల్ నెలలో జరుగు ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటలలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కేవీపీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ పిలుపునిచ్చారు. పట్టణ స్థాయి సమావేశం కెవిపిఎస్ డివిజన్ అధ్యక్షుడు హనుమకొండ సంజీవ అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా హాజరైన కేవీపీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ మాట్లాడుతూ నేటికి దళితులకు గుడి ప్రవేశంపెల్లి గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, క్షవరం చేయకపోవడం, దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడి, హోటళ్లలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం, రచ్చబండ మీద కూర్చోనివ్వకపోవడం, వంటి కుల వివక్ష రూపాలు కొనసాగుతున్నాయన్నారు. పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు. ఇంకా అనేక రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందన్నారు. ఏప్రిల్ 15 నుండి 30 వరకు ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మిస్తున్నామన్నారు. 1955 పౌర హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారంగా ప్రతి నెల చివరి రోజున పౌరహక్కుల పరిరక్షణ దినోత్సవం నిర్వహిస్తూ కులవివక్షతకు వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్యవంతం చేయాలన్నారు. జస్టిస్ పున్నయ్య కమీషన్ సిఫార్సుల ప్రకారంగా ప్రతి వారం చివరి రోజున కుల వివక్షతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కుల వివక్ష నిర్మూలనకు కృషి చేయాలని చెప్పారు. కుల వివక్షపై ప్రతిఘటన పోరాటాల్లో అన్ని రాజకీయ పార్టీలు సంఘాలు, వ్యక్తులు, శక్తులు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ నర్సంపేట పట్టణ కార్యదర్శి మొలుగూరి రాజు, అధ్యక్షులు సింగారపు బాబు, కమిటీ సభ్యులు జన్ను రమేష్, దార మహేందర్, మహేష్, ప్రశాంత్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు గడువు పొడగించాలి

**-ట్విట్టర్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి ఎబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విజ్ఞప్తి**

నర్సంపేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ యువతీ యువకులకు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, ఓబీసీలోని నిరుపేదల కోసం రాజీవ్ యువ వికాస్ ద్వారా వారి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్‌యువ వికాస్ దరఖాస్తుదారులకు, గత రెండు రోజుల నుండి సర్వర్ డౌన్ ఉండడంతో దరఖాస్తు దారులు మీసేవ ఆన్లైన్ సెంటర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద గంటల తరబడి వేచి ఉండే పరిస్థితి నెలకొందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే స్పందించి సాంకేతిక లోపాన్ని సరిచేసి రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు గడువు పెంచి నిరుద్యోగ యువతీ యువకులకు న్యాయం చేయవలసిందిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్, శివకుమార్, ప్రసన్నకుమార్, గౌతమ్, మహేందర్, అభినవ్, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల వైద్యం కోసం హైదరాబాదులో హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

*భూపాలపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*

సింగరేణి కార్మికులకు వైద్యం అందని ద్రాక్షలా మారిందని, కార్పొరేట్ వైద్యం అందించేందుకు హైదరాబాదులో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను యాజమాన్యం ఏర్పాటు చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటియుసి కొమురయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు ఏ అనారోగ్యం వచ్చిన ప్రైవేటు వైద్యానికి రిఫర్ చేస్తున్నారని అందుకుగాను వైద్యం ఖర్చు ఏటా రూ.200 కోట్లు ఖర్చు అవుతుందని, 100 కోట్లతో హైదరాబాదులో సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ను ఏర్పాటు చేస్తే కార్మికులకు సులువుగా నాణ్యమైన కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుందని అన్నారు. ఈ విషయంపై ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా యాజమాన్యం, ప్రభుత్వం దృష్టికి స్ట్రక్చర్ మీటింగ్లో తీసుకురావడం జరిగిందని త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అట్లాగే రిటైర్మెంట్ కార్మికులకు వైద్య ఖర్చులకోసం 40 శాతం ఖర్చుల నిమిత్తం



రికవరీ చేస్తున్నారని మన సంస్థలో 40, 50 సంవత్సరాలు పనిచేసిన కార్మికునికి ఇలాంటి రికవరీ చేయడం సరైనది కాదని, రిటర్మెంట్ కార్మికులకు బిపి షుగర్ మందులను వారు ఎక్కడైతే ఉంటున్నారో ఆ ఏరియాలోనే మందులు అందజేసే విధంగా చేయాలని యాజమాన్యాన్ని కోరడం జరిగిందని వివరించారు. అట్లాగే కార్మికుల సొంతింటి అమలు కోసం స్ట్రక్చర్ మీటింగులో చర్చించడం జరిగిందని 250 గజాల స్థలం ఇవ్వాలా లేదా సింగరేణి క్వార్టర్ కేటాయించాలనే అంశంపై కమిటీ వేయడం జరిగిందని త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. జనరల్ మజ్దూర్, బదిలీ వర్కర్స్ పేరు మార్చాలని కోరడం జరిగిందని దీంతో 16,000 మంది కార్మికుల డిసిగ్నేషన్ మారబోతుందని అన్నారు. కార్మికుల పిల్లలకు మెరిట్ స్కాలర్షిప్ ఇవ్వటం కోసం 16 వేల నిర్ణయించడం జరిగిందని, ఏఐటీయూసీ గెలిచిన నుండి అనేక సమస్యలపై స్ట్రక్చర్ మీటింగ్లో చర్చించడం జరిగిందని డిస్మిస్ కార్మికుల ఉద్యోగాల విషయంలో మాట్లాడటం జరిగిందని, క్యాంటీన్లు ప్రైవేట్ పరం చేయకుండా అండర్ గ్రౌండ్ క్యాంటీన్లు యాజమాన్యమే నడపాలని కేటీకే 5 ఇంక్లైన్ మొదటగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు గుర్తింపు సంఘంగా స్ట్రక్చర్ మీటింగ్లో చర్చించిన అనేక సమస్యలు త్వరలోనే పరిష్కారం కాబోతున్నాయని రాజ్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గురింజ పెల్లి సుధాకర్ రెడ్డి, కాంట్రాక్ట్ కార్మికుల ఇన్చార్జి నూకల చంద్రమోళి, గణేష్, చేరాలు, అస్లాం వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.




# నేటి జై బాపు జై భీమ్ జై సామ్వీ ధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## మండల పార్టీ ..అధ్యక్షుడు గూట్ల తిరుపతి.

*చిట్యాల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త,;*



మండలంలో ని చైన్ పాక, అందుకు తండా, గిద్ద ముత్తారం, కాల్వపల్లి గ్రామాలలో ఆదివారం జై బాబు జై భీమ్ జై స్వామి దాన్ కార్యక్రమం నిర్వహించబడుతుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి తెలిపారు. టీపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు కార్యక్రమం చేపడుతున్నట్లు తిరుపతి చెప్పారు. మండలంలోని పార్టీ శ్రేణులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఉదయం 6 గంటల నుండి కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు.

# వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ పార్టీ ధర్నా

*భూపాలపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*




జయశంకర్ జిల్లా భూపాలపల్లి కేంద్రంలో కృష్ణ కాలనీ మెయిన్ రోడ్డు వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ముస్లిం మైనారిటీల పై కక్ష సాధింపు కోసమే వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చి ఆమోదం తెలిపింది అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ స్థాయి పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ చట్టాన్ని చాలా రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు వ్యతిరేకిస్తున్నప్పటికీ టిడిపి, జేడియు పార్టీల సహకారంతో ఓటింగ్ ద్వారా చట్టాన్ని ఆమోదం చేసుకోవడం జరిగిందన్నారు. ముస్లిం మైనారిటీల అభివృద్ధి కాకుండా చేయాలని లక్ష యంతో ఈ చట్టాన్ని పార్లమెంటుకు తీసుకొచ్చిందన్నారు. వక్ఫ్ బోర్డుకు ఇతర మతస్తులు సహాయం చేయకుండా ఈ చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. హిందువులు కానీ ఇతర మతస్తులు గాని బోర్డుకుఆర్థికంగా సహాయం చేయాలంటే వారు కూడా మతం మారాలని అలా అయితేనే సహాయాలు చేయాలని ఈ చట్టంలో ఉందని తెలిపారు. ఇలాంటి చట్టాలు తీసుకురావడం సరైన పద్ధతి కాదని అన్నారు. వెంటనే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు.ప్రవీణ్ కుమార్, నూకల చంద్రమోళి, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, యాకూబ్ పాషా, మట్టి కృష్ణ, మేడి శేఖర్, ఎండి రజియా, ఇటుకల శ్రీలత, గడ్డం సరూప, పెద్దమంలో సంధ్య, పల్లెల రజిత, స్వప్న, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి హై స్కూల్ లో వ్యాసరచన పోటీలు

*భూపాలపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సింగరేణి హై స్కూల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని ఏరియా అధికార ప్రతినిధి . మారుతి గారు తెలియజేయడం జరిగింది. ఈ వ్యాసరచన పోటీలను ఎస్సీ ఎస్టీ ప్రతినిధులు వచ్చి పరిశీలించడం జరిగిందని ఈ పరీక్ష లో గెలుపొందిన విద్యార్థులకు 14. 04. 2025 రోజున స్థానిక కృష్ణ కాలనీ మినీ ఫంక్షన్ హాల్ లో జరిగే అంబేద్కర్ జయంతి వేడుకల్లో విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు.

# ప్రచారాలకే పరిమితమైన కాంగ్రెస్ ప్రభుత్వం

*భూపాలపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి ఎలా ఉందంటే ప్రచారం ఎక్కువ అబద్ధాలు ఎక్కువ పనితనం తక్కువ అనే విదంగా ఉందని దొంగల రాజేందర్ అన్నారు.శనివారం భూపాల్ పల్లి జిల్లా కేంద్రంలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గావ్ చలో బస్థీమే చేలో కార్యక్రమంలో భాగంగా పట్టణ కేంద్రంలో ప్రజలను కలిసి బిజెపి సంక్షేమ పథకాలను వివరించడం జరిగిందని అన్నారు సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు దొంగల రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సన్న బియ్యం పేరుతో ప్రచారం ఎక్కువ అబద్ధాలు ఎక్కువ చెప్తూ ప్రజలను మోసం చేస్తుందని అన్నారు సన్నబియ్యానికి ఇస్తున్నటువంటి నిధులను రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తున్నట్లుగా కాంగ్రెస్ కార్యకర్తలు రేషన్ డీలర్ల వద్ద ఫ్లెక్సీలు పెట్టడం సిగ్గుచేటని అన్నారు గత పది సంవత్సరాలుగా పేద ప్రజల కోసం నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం ఉచితంగా బియ్యము అందిస్తుంటే రేషన్ షాపుల వద్ద నరేంద్ర మోడీ గారి ఫోటో లేకుండా కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క నాయకుల ఫోటోలు పెట్టి ప్రచారం చేసుకోవడం ప్రజలంతా అర్థం చేసుకుంటున్నారని అన్నారు గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి అబద్ధాల ప్రచారాలతో ముందుకెళ్లిందని అన్నారు టిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరములు అధికారంలో ఉంటే రేషన్ కార్డులు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు రేషన్ కార్డ్స్ ఇస్తే నరేంద్ర మోడీ గారి ఫోటో పెట్టాల్సి వస్తుందని కెసిఆర్ రేషన్ కార్డ్స్ తెలంగాణ ప్రభుత్వం పేరు మీద ఇవ్వలేదని అన్నారు ఇప్పుడు చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో రేషన్ కార్డులు ఇస్తామని అబద్ధాల ప్రచారాలు చేసి ఇప్పుడు రేషన్ కార్డులు ఇవ్వకుండా రేషన్ కార్డులు ఇస్తామని అబద్ధపు ప్రచారాలు 12 నెలలుగా చేస్తూ ప్రజలను మోసం చేస్తుందని అన్నారు రేషన్ కార్డులు లేక పేదలైన ప్రజలు రేషన్ బియ్యం కోసం మరియు అనేక సంక్షేమ పథకాలు కోల్పోతూ బాధపడుతున్నారని అన్నారు ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రతిదానికి రేషన్ కార్డ్ అవసరం ఉందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే కొత్తగా రేషన్ కార్డులు అందించాలని అన్నారు కాంగ్రెస్ పార్టీ కొట్టించే ఫ్లెక్సీలు మీరు ఎన్ని కిలోల బియ్యం ఉచితంగా ఇస్తున్నారో ప్రింట్ చేసి ప్రజల ముందు ఉంచాలని అన్నారు రేషన్ డీలర్ల వద్ద ప్రధాని నరేంద్ర మోడీగారి ఫ్లెక్సీలు తీయించి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫ్లెక్సీలు పెడుతున్నారని ఇలాంటి వాతావరణం మంచిది కాదని అన్నారు . ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బట్టు రవి, ఊరటి మునేందర్ , రాథోడ్ బాబురావు ఆయిల కొమురయ్య. కుమార్, శ్రీను, తాండ్ర హరీష్, ఆవుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

*చిట్యాల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :*



భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బిజెపి ఆధ్వర్యంలో శనివారం పాలాభిషేకం చేశారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసి పాలాభిషేకం చేయడం జరిగిందని మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ రాజ్యాంగం ద్వారానే సాధ్యమైందని చెప్పారు. భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుంది ని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనలో పయనించాలని పిలుపునిచ్చారు. బిజెపి నాయకులు గజనాల రవీందర్, చింతల రాజేందర్, కింసారపు ప్రభాకర్, గుండా మణికుమార్, ర్యాకం శ్రావన్, కలువ చర్ల కిషోర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

## ఎస్సై శ్రావణ్ కుమార్

*చిట్యాల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:*



ఈనెల 26న భూపాలపల్లి జిల్లాల కేంద్రంలో నిర్వహించబోయే జాబ్ మేళను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్ లు పిలుపునిచ్చా రు. ఈ మేరకు మండలంలోని గోపాలపురం లో గ్రామ శాఖ అధ్యక్షుడు నీలం కుమారస్వామి ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పదవ తరగతి, ఆపై చదివినవారు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి, ఏఎస్ఐ సమ్మిరెడ్డి, అంగన్వాడి టీచర్ లు శ్రీదేవి, జ్యోతి, నీలవర్ణ, మహిళా సమాఖ్య సిఏ ఓంకార్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోవిందుల భద్రయ్య, హెడ్ కానిస్టేబుల్ యాకయ్య, కానిస్టేబుల్ నాగరాజు, యూత్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దేశానికి వెన్నుముక రైతు

## -ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్



మరిపెడ,ఏప్రిల్12,ప్రభాతవార్త: దేశానికి వెన్నుముక రైతు అలాంటి రైతు సంతోషంగా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ అన్నారు. శనివారం మండలంలోని వీరారం, తాళ్లఊకల్ గ్రామాల్లో ఐకెపి కేంద్రాల ద్వారా ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సన్నవడ్లకు రూ.2320 తో పాటు 500బోనస్ అధనంగా అందిస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన వరి ధాన్యానికి అధిక ధరలు కేటాయించినట్లు తెలిపారు. వరి ధాన్యంలో తాలు, తేమ లేకుండా చూడాలన్నారు. రైతులను కొనుగోలుకేంద్రాల వారు మోసం చేయవద్దని, తరుగు తీయోద్దని అక్రమాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. రైతులు సన్న రకం ధాన్యంపై మొగ్గుచూపేందుకు రూ.500బోనస్ అందజేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రిజిస్టర్‌లను సక్రమంగా నిర్వహించాలని ఓపిఎంఎస్‌లో ఎప్పటి కప్పుడు వివరాలు నమోదు చేయాలని తద్వారా రైతుల ఖాతాల్లో నగదు జమ అవుతుందన్నారు. ధాన్యం నిల్వ ఉండకుండా అదేరోజు మిల్లర్లకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బోడ వీరాసింగ్, ఏపిఎం రాములు తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

## -సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఏప్రిల్12,ప్రభాతవార్త:



కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లు కార్మికుల పట్ల శాపంగా మారాయని అవి అమల్లోకి వస్తే కార్మికవర్గం కట్టు బానిసలుగా మారుతారని వెంటనే వాటిని రద్దు చేయాలని కోరుతూ మే 20న చేపట్టిన దేశవ్యాప్త సమ్మేలో కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు పిలుపునిచ్చారు. శనివారం సిఐటియు కార్యాలయంలో వాసం దుర్గారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ సర్కార్ కార్పోరేట్‌లకు బానిసలుగా చేయడం కోసం కొత్త లేబర్‌కోడ్‌లను తీసుకొచ్చారన్నారు. అవి అమల్లోకి వస్తే 12గంటల పనిని చట్టబద్ధం చేస్తారని, సామాజిక భద్రత తగ్గిస్తారని, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ వారికి అప్పగిస్తారన్నారు. అదేవిధంగా మేడే సందర్భంగా పెద్ద ఎత్తున అరుణపతాకాలు ఎగురవేసి మేడే ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరికుంట్ల నాగన్న, కోటేశ్వరరావు, స్నేహబిందు, ఆండాలు, వెంకన్న, రవి, బాలు, జనార్ధన్, హేమ, లక్ష్మణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అఖిలభారత కిసాన్‌సభ ఆవిర్భావ వేడుకలు

మరిపెడ,ఏప్రిల్12,ప్రభాతవార్త:



మండల ంలోని గుండెపూడి గ్రామంలో శనివారం అఖిలభారత కిసాన్ సభ 89వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుసంఘం మండల కార్యదర్శి కందాల రమేష్ రైతుకూలీ సంఘం జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1936ఏప్రిల్11న లక్నోలో అఖిలభారత సదస్సు ఏర్పాటు చేసి జెండాను ఆవిష్కరించారన్నారు. నాటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు జరిగాయన్నారు. తెలంగాణ ప్రాంతంలో తెలంగాణ సాయుధ, రైతాంగ పోరాటం వర్లి ఆదివాసిల తిరుగబాటు, బెంగాల్లో తేబాగ పోరాటం కేరళలో వాయిలార్ పోరాటం తదితర పోరాటాలు జరిగినట్లు గుర్తుచేశారు. నేటిపాలకులు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా రైతాంగాన్ని దగా చేస్తున్నారని, రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి కార్పోరేట్లకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించేంత వరకు ప్రభుత్వాలపై నిరంతరాయంగా పోరాటాలు చేస్తూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో అల్లీ శ్రీనివాస్ రెడ్డి, యామిని, నారాయణ, షరీఫ్, లక్ష్మి, లచ్చమ్మ, సాయమ్మ, నర్సమ్మ, నిత్యశ్రీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ సదస్సులో సత్తాచాటిన భూముల రాజేష్

కురవి,ఏప్రిల్12,ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల్లో ఇంగ్లీష్ గ్రామర్ నేర్చుకోవడంలో వెనుకబాటు తనాన్ని పోగొట్టడం ఎలా అనే అంశంపై కురవి మండలకేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు భూముల రాకేష్ ప్రపంచ సదస్సు(ఆన్‌లైన్)లో సత్తాచాటాడు. ఈ మేరకు తాను రూపొందించిన పరిశోధన పత్రం అంతర్జాతీయ ఆంగ్ల సదస్సుకు ఎంపికైంది. ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ ఇంగ్లీష్ టీచర్స్ ఆన్ ఫారెన్ లాంగ్వేజ్ వారు ప్రతి యోటా నిర్వహించే సదస్సుకు ఈసారి రాజేష్ ఎంపిక అవడంతో మండలకేంద్రంతో పాటు జిల్లావాప్తంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంగ్లీష్ గ్రామర్ నేర్చుకోవడంలో విద్యార్థుల మాతృభాష ప్రభావం అనే పరిశోధన త్వరలో ప్రచురితం అవుతుందని, తనకు వంగర లక్ష్మణ్ గైడ్‌గా వ్యవహరించినట్లు తెలిపారు. కాగా రాజేష్ ప్రస్తుతం వరంగల్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు.

# బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

మహబూబాబాద్ రూరల్,ఏప్రిల్12,ప్రభాతవార్త:



బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని శనివారం జిల్లాలోని కంబాలపల్లి, రెడ్యాల, సోమ్లతండా, కొల్లాపురం, బొద్దుగొండ గ్రామాల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదివితే కలిగే లాభాలను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. అదేవిధంగా పిఎం శ్రీ పథకం ద్వారా కంబాలపల్లి పాఠశాలలో కంప్యూటర్ విద్యతో పాటు పలు రకాల కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ప్రధానోపాధ్యాయులు ఉప్పలయ్య, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, రాజేశ్వరి, సరిరాం, నవీన్, శివ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న టిడిపి నేతలు

మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్12,ప్రభాతవార్త:



మండలంలోని అయోధ్య గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని శనివారం మహబూబాబాద్ టిడిపి పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రాంచందర్‌రావు, మాజీ ఎంపిటిసి రామచంద్రమ్మ దంపతులతో పాటు టిడిపి పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి ప్రేమ్‌చంద్ వ్యాస్‌లు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరు వెంకటేశ్వరుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లాగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. వారి వెంట టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి సుతారపు వెంకటనారాయణ ఉన్నారు.

## మహబూబాబాద్ వార్త

# అనారోగ్యంతో మాకుల దేవాలయ అంటెండర్ మృతి

మరిపెడ,ఏప్రిల్12,ప్రభాతవార్త:



మరిపెడ మున్సిపాలిటికి చెందిన మచ్చర్ల ఉప్పలయ్య(44)మాకుల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. గత రెండు నెలలుగా అనారోగ్యంతో ఆధపడుతుండడంతో ఉప్పలయ్యను కుటుంబ సభ్యులు పలు ఆసుపత్రుల్లో చికిత్స అందించారు. ఈ క్రమంలో పరిస్థితి విషమించి ఉప్పలయ్య శనివారం మృతిచెందాడు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

# వనజివి రామయ్యకు ధైద వెంకన్న నివాళులు

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్12,ప్రభాతవార్త:



ప్రకృతి ప్రేమికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహిత వనజీవి రామయ్య అనారోగ్యంతో ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మరణించారు. ఈ మేరకు హరితమిత్ర అవార్డు గ్రహిత మహబూబాబాద్‌కు చెందన ధైద వెంకన్న వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వనజీవి రామయ్య కోటికి పైగా మొక్కలు నాటి ప్రజల హృదయాలను గెల్చుకున్నారని, భవిష్యత్ తరాలకు ప్రకృతిని ప్రసాదించిన మహనీయులు అని కొనియాడారు. ప్రజలందరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడడమే ఆయనకు మనం నిచ్చే నివాళి అన్నారు.

# సూరబాక నాగన్నకు నివాళులు అర్పించిన గౌని ఐలయ్య

బయ్యారం,ఏప్రిల్12,ప్రభాతవార్త:

మండలంలోని రామగుండాల గ్రామ పంచాయతీలో సింగారం గ్రామానికి చెందిన సూరబాక నాగన్న శనివారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ (ఎం.ఎల్)న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య నాగన్న భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాగన్న కుటుంబం ప్రజల కోసం విలువైన త్యాగాలు చేసిందని, తన తుదిశ్వాస వరకు ఆదర్శ కమ్యూనిస్టుగా నాగన్న జీవించాడన్నారు. నాగన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువతరం ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మోకాళ్ల మురళీకృష్ణ, బానోత్ నర్సింహ, నాగేశ్వర్‌రావు, రాము, బుచ్చిరాములు, లక్ష్మయ్య, రంగయ్య, ధర్మా, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య

నెల్లికుదురు,ఏప్రిల్ 12, ప్రభాతవార్త

మండలంలోని నర్సింహులగూడెం స్టేజీ సమీపంలో గ్రీన్‌ఫీల్డు హైవే క్యాంప్‌లో పనిచేస్తున్న యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకోగా శనివారం ఉదయం వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళితే స్థానికులు తెలిపిన కథనం ప్రకారం.. నర్సింహులగూడెం స్టేజీ సమీపంలో గ్రీన్‌ఫీల్డు హైవే క్యాంప్‌లో బీహార్‌కు చెందిన యువకుడు మన్‌జిత్‌కుమార్ (22) తండ్రి గామానంద్‌షా గుమస్తా పనులు చేస్తున్నాడు.ఈ క్రమంలో గ్రీన్‌ఫీల్డు హైవే కాంట్రాక్టర్ తరచూ చేస్తున్న పనిభారం వేధింపులను తట్టుకోలేక గుమస్తాగా పనిచేస్తున్న యువకుడు మన్‌జిత్‌కుమార్



శుక్రవారం రాత్రి చాల సమయం పోన్లో అవుతలి వ్యక్తితో మాట్లాడి ఆత్మహత్య చేసుకున్నట్లుగా,పోన్లో మాట్లాడిన విషయాలపై నేటి అదునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి లోతైన విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని పలువురు కార్మికుల సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని మృత దేహాన్ని శవపరీక్షల నిమిత్తం మాహబాద్ ఏరియా అస్పత్రికి తరలించారు.కాగ మృతికి సంబందించిన పూర్తి వివరాలు పోలీసుల పోన్‌విచారణలో తెలియాల్సి ఉంది.ఇది ఇలా ఉండగా గతంలో కూడ యాజమాన్యం వేధింపులకు తట్టుకోలేక ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘనలు ఉన్నట్లుగా పలువురు కార్మికులు చర్చించుకోవడం చర్చనీయాంశంగా మారింది.

## తెలంగాణ పంచాయత్ పరిషత్ అధ్యక్షులుగా ఎంఏ జలీల్

గార్ల, ఏప్రిల్12 ప్రభాతవార్త:



సుదీర్ఘ రాజకీయజీవితంతో పాటు ఆల్‌ఇండియా పంచాయత్ పరిషత్‌లలో పలుశాఖలలో వివిధ పదవులకు సేవలందించిన మండలకేంద్రానికి చెందిన ఎంఏ జలీల్ తెలంగాణ పంచాయత్ పరిషత్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. డిల్లీలో అఖిల భారత పంచాయత్ పరిషత్ కార్యనిర్వహక అధ్యక్షులు అశోక్ చౌహన్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని జలీల్ అందుకున్నట్లు జలీల్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పంచాయత్ పరిషత్ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ పంచాయత్ పరిషత్ పనిచేస్తుందని సూచించారు. మాజీ ప్రధాని రాజీవ్‌గాంధి తీసుకవచ్చిన 73, 74రాజ్యాంగ సవరణలు అమలయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. స్థానికసంస్థల సభ్యులు ఎదుర్కోంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారం కోసం కృషిచేస్తానని, వర్కింగ్ కమిటీ నియామకాలను పూర్తి చేస్తామని నూతనంగా అధ్యక్షులుగా ఎంపికైన ఎంఏ జలీల్ తెలిపారు. సంస్థ జాతీయ అధ్యక్షులు మాజిమంత్రివర్యులు సుబోద్‌కాంత్ సహాయ్, వర్కింగ్ ప్రసిడెంట్ అశోక్‌చౌహన్, జాతీయ ప్రధానకార్యదర్శులు అనిల్‌శర్మ, ద్యాన్‌పాల్, జన్ను రామచంద్రయ్య, చితంబర్‌రెడ్డి, ఆల్‌ఇండియా పంచాయత్ పరిషత్ దక్షిణాది రాష్ట్రాల సమన్వయకర్త విజయ్‌వర్మ, పాకాలపాటి, తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

## జార్జిరెడ్డి వర్ధంతి సభలను జయప్రదం చేయండి

గార్ల, ఏప్రిల్12 ప్రభాతవార్త:

ఈనెల10 నుండి 14వ తేది వరకు నిర్వహించనున్న జార్జిరెడ్డి 53వ వర్ధంతి సభలను జయప్రదం చేయాలని పిడిఎస్‌యు మండల కార్యదర్శి మునగాల మహేష్‌కుమార్ కోరారు. శనివారం మండల పరిధి మద్దివంచ గ్రామంలో పిడిఎస్‌యు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని పోష్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఉస్మానియా యూనివర్సిటిలో ర్యాగింగ్ పేరుతో గ్రామీణ పేద విద్యార్థులను భయబ్రాంతులకు గురిచేస్తు చదువులకు దూరం చేస్తున్న తరుణంలో జార్జిరెడ్డి వాటికి వ్యతిరేకంగా పోరాటాలు చేశారని, మరోవైపు మహిళలపై జరుగుతున్న లైంగిక దాఢులు, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడిన నాయకులు జార్జిరెడ్డి అని కొనియాడారు. ఘనంగా నిర్వహించనున్న వర్ధంతి సభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు పవన్, సతీష్, విద్యార్థులు, తదితరులున్నారు.



## హత్యకు పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

**-హత్యకేసును సిబిఐకి బదిలి చేయాలి**

**-ఆదివాసీ సంక్షేమపరిషత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఈసాల సురేష్**

గార్ల, ఏప్రిల్12 ప్రభాతవార్త:



మండల పరిధి సీతంపేట గ్రామంలో అదేగ్రామానికి చెందిన ఉద్యోగస్తుడు, ఆదివాసి గుమ్మడి మహేష్‌ను రాత్రి ఇంట్లో ఒంటరీగా ఉన్న సమయంలో బతుకుతెరువు కోసం వచ్చిన అదే గ్రామానికి చెందిన గిరిజనేతర వ్యక్తులు అతికిరాతకంగా చంపి ఆరునెలలు గడుస్తున్నా పోలీసులు ఇద్దరిని అరెస్ట్‌చేసి చేతులు దులుపుకున్నారని, తక్షణమే హత్యకు పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఆదివాసీ సంక్షేమపరిషత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఈసాల సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీతంపేట గ్రామంలో ఏర్పాటుచేసిన సంఘం ముఖ్యనాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతు అన్యకులస్తులకు ప్రవేశం లేని గిరిజన గ్రామంలో అన్యాయమని ప్రశ్నించిన మహేషన లాంటి యువకులను హత్యచేస్తుంటే రక్షణకల్పించాల్సిన పోలీస్‌యంత్రాంగం నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్, ఎస్పి తక్షణమే చొరవచూపి కేసును పరిష్కరించకపోతే గ్రామంలోని ఆదివాసీ ఇండ్లను ద్వంసం చేసి గిరిసే ప్రమాదం ఉందని ఆయన ఆరోపించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి సిద్దబోయిన భాస్కర్. ఖమ్మంజిల్లా ప్రధాన కార్యదర్శి వట్టం నాగేశ్వరావు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వి.సి దొర, యల్లబోయిన రామ్‌ప్రసాద్, ఖమ్మం జిల్లా కార్యదర్శి, మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఈక నాగేశ్వరావు, మహబూబాబాద్ జిల్లా గౌరవఅధ్యక్షులు పెండెకట్ల సమ్మయ్య, ఖమ్మం జిల్లా కార్యదర్శి యద్దల్లపల్లి శ్రీను, గ్రామస్తులు, తదితరులున్నారు.

## శ్రీకార్యసిద్ధి హనుమాన్ జన్మోత్సవ బైక్‌లతో శోభయాత్ర విజయవంతం

గార్ల, ఏప్రిల్12 ప్రభాతవార్త:

శ్రీకార్యసిద్ధి ఆంజనేయ స్వామి జన్మోత్సవంను పురష్కరించుకొని శనివారం టూవీలర్‌లతో నిర్వహించిన శోభయాత్ర విజయవంతం. శ్రీహనుమాన్ జన్మోత్సవం సందర్భంగా విశ్వహిందు పరిషత్ ఆద్వర్యంలో స్థానిక తూర్పు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అచటి నుండి టూవీలర్లపై శోభయాత్ర ప్రారంభించి ప్రధాన పురవీధుల గుండా జై శ్రీరాం.. జైశ్రీరాం...జై హనుమాన్.. అంటు భక్తుల నామస్మరణాలతో పురవీధులలో మారుమ్రోగగా బైకులపై శోభయాత్ర విజయవంతం చేశారు. ఈకార్యక్రమంలో అత్యధికంగా భక్తులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## వైభవంగా నాగేంద్ర స్వామి కళ్యాణం

తొర్రూరు,ఏప్రిల్ 12,ప్రభాతవార్త

డివిజన్ కేంద్రంలోని పంచముఖ నాగేంద్ర స్వామి ఆలయంలో 19వ వార్షికోత్సవ వేడుకలు శనివారం విశేష పూజ కార్యక్రమాల నడుమ అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఆలయ అర్చకులు ఓలేటి గీతాచార్యులు,యాదగిరి ఆచార్యఉలు,నరసింహమూర్తి శర్మ ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు ప్రారంభించారు.పంచసూక్త పఠనంతో గోక్షిరాభిషేకం, పంచమృత అభిషేకం,అష్టోత్తర పూజ,మహానివేదన,మంత్రపుష్పం కార్యక్రమాలను శాస్త్రీయంగా నిర్వహించారు.స్వామివారిని నూతన వస్త్రాలతో రకరకాల పుష్ప మాలలతో సుందరంగా అలంకరించారు .అనంతరం నిర్వహించిన కళ్యాణోత్సవంలో స్వామివారికి యజ్ఞోపవిత ధారణ,మధు పర్వం,మహా సంకల్పం మాంగల్య ధారణ కార్యక్రమాలను లోక కళ్యాణార్థం కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ కళ్యాణోత్సవంలో గోపారపు కౌశిక్ వినీషా దంపతులు నూతన వస్త్రాలు,మంగళసూత్రం స్వామివారికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గోపారపు నాగేశ్వరరావు విజయలక్ష్మి,ప్రధాన కార్యదర్శి కల్లూరి నాగేంద్ర చారి కళావతి,కోశాధికారి దార నాగ శివప్రసాద్ శేషు కుమారి,గౌరవ అధ్యక్షుడు చకిలేల నాగరాజు అలివేలు దంపతులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో ఘనంగా లక్ష్మీసమేత శ్రీలక్ష్మీనారాయణస్వామి కళ్యాణం

గార్ల, ఏప్రిల్12 ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలోనే చరిత్ర ప్రసిద్ధి గాంచి కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగా సిరిసంపదలు కటాక్షించే సుందర మూర్తులు లక్ష్మీసమేత శ్రీలక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం శనివారం ఉదయం భక్తిశ్రద్దలతో కనుల పండువగా వైభవంగా నిర్వహించారు. మండల కే ంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో ప్రతియేటా చైత్రశుద్ద పౌర్ణమి నాడు శ్రీలక్ష్మీనారాయణ స్వామి కళ్యాణ జరిపించడం ఆనవాయితీగా వస్తుంది. ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ చారీలు శ్రీలక్ష్మీ సమేత లక్ష్మీనారాయణ స్వామి, భూనీలాదేవి అమ్మవారలకు అభిషేకాలు జరిపించి పట్టు వస్త్రాలు, పసుపు,కుంకుమ, గంథం సమర్పించి వేదమంత్రోత్సరణాలు, సన్నాయి మేళతాలాలు మారుమ్రోగంగా, భక్తుల జయ ద్వనుల నడుమ పూలమాలలతో వైభవంగా అలంకరించిన కళ్యాణ మండపంలోకి వేంచేంపుచేసినారు. ఈకళ్యాణ మహోత్సవానికి వంశపార్యంపర్యంగా బనుకు ఓబుల్‌రాజు అన్నపూర్ణ దంపతులు, బనుకు శ్రీనివాస్ యాదవ్ ప్రమీలాదేవి దంపతులు, దండుబోయిన మురళీకృష్ణ నేలూరాణా దంపతులు పీఠల మీద కూర్చోని పట్టువస్త్రాలు, పూలు, పండ్లు, సమర్పించుకున్నారు. వేదమంత్రాలు, సన్నాయి. మేళతాళాల నడుమ కళ్యాణం కమనీయంగా జరిగింది. ఈసందర్భంగా అర్చకులు మాట్లాడుతు దేశంలోనే అరుదుగా ఉండే లక్ష్మీనారాయణస్వామి దేవాలయం గార్లలో ఉండటం ఓప్రత్యేకతగా ప్రముఖులు చెప్పుకుంటున్నారని. లక్ష్మీదేవికి ప్రీతికలిగించే యజ్ఞాలు, భక్తితో జరిపేపూజలు నిర్వహిస్తు లక్ష్మీనారాయణస్వామి ఆలయం చుట్టు 11సార్లు ప్రదక్షణలు చేసి అమ్మవారిని తలుచుకుంటు మనస్సులో అనుకున్న కోరికలను కోరుకుంటే అమ్మవారు అనుగ్రహిస్తుందని భక్తులు నమ్మకంగా వస్తూ పూజిస్తారని తెలిపారు. స్వామివారి కళ్యాణం అనంతరం మంగళ హరతి, పుళిహోర, పొంగలి, తీర్థప్రసాదరములు వినియోగం చేశారు. ఈకార్యక్రమంలో ప్రముఖులు, మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహక కమిటీ ఎన్నిక

*పర్వతగిరి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*

డా.బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రావూరు గ్రామంలో ఏప్రిల్ 14 రోజున విగ్రహా ప్రతిష్టాపన కోసం భూమిపూజ కార్యక్రమం నిర్వహించబడుతున్నట్లు ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, దళిత వివిధ ప్రజా సంఘాల నాయకులు,



ప్రతి ఒక్కరు ఇదే ఆహ్వానంగా భావించి మా యొక్క గ్రామానికి విచ్చేసి విజయవంతం చేయాలని గ్రామ ప్రముఖులు, గ్రామ పెద్దలు, వివిధ యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొమ్ము రమేష్, ఉపాధ్యక్షులుగా వేల్పుల భాస్కర్, కార్యదర్శిగా ఆబర్ల రవి, సహాయ కార్యదర్శిగా కొమ్ము వెంకన్న, కోశాధికారిగా కందికట్ల భాస్కర్, సలహాదారు కొమ్ము భాస్కర్, యూత్ నాయకులు జిల్లా నవీన్, కొమ్ము రాకేష్, ఆబర్ల రమేష్, కొమ్ము రంజిత్, కొమ్ము అజయ్, కొమ్ము అభినవ్, కొండేటి రామకృష్ణ, కొమ్ము బాబు, కొమ్ము దర్గయ్య, పొన్నాల కొమ్మాలు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వదూవరులను ఆశీర్వదించిన మాజీమంత్రి ఎర్రబెల్లి

*పర్వతగిరి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*

పర్వతగిరి మండలం దౌలత్‌నగర్ బాజుతండా మాజీ ఎంపిటిసి మాలోతు రవీందర్ కూతురి వివాహ వేడుకకి హాజరై నూతన



వదూవరులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆశీర్వదించారు. ఆయనతో పాటు మాజీ జిల్లా రైతు బంధు సభ్యులు చింతపట్ల సోమేశ్వర్‌రావు, మాజీ ఎంపిటిసి మాడుగుల రాజు, మాజీ సర్పంచ్ కొల్లూరి వెంకటేశ్వర్లు, నాయకులు చిదురు తిరుపతి, నాగుల బాబు, రంగుకుమార్, చీమల బిక్షపతి, మాలోతు లాల్, యూత్ నాయకులు చినపెల్లి అజయ్ పాల్గొన్నారు.

## మోడి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

*పర్వతగిరి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*

దేశంలో ధరల పెరుగుదలను నిరసిస్తూ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్‌రాజ్ ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ మాట్లాడుతూ మోడి సర్కార్ కేవలం వ్యాపారం మనస్తత్వంతో నడుస్తుందని దేశాన్ని సూపర్‌పవర్‌గా మారుస్తానని ప్రగల్భాలు పలికి మోడి దేశాన్ని పాతాలనికి తొక్కేస్తున్నారని దీంతో పేద ప్రజలపై పెను భారం మోపుతందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూక్య విజేందర్, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల ఉపాధ్యక్షులు మూడు దేవరాజ్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొట్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పర్వతగిరిలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*పర్వతగిరి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*

పర్వతగిరి మండలంలో భారతీయ జనతా పార్టీ(బిజెపి) వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కన్వీనర్ బత్తిని దేవేందర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కుందూరు మహేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాభోయే స్థానిక ఎన్నికల



సమయంలో పార్టీ విజయానికి అదనపు కృషి చేయాలని ప్రతి గ్రామంలో జెండాను ఎగురవేయాలని పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి కార్యకర్తలకు ఇచ్చిన సందేశాన్ని కో కన్వీనర్ గొల్లపల్లి సంతోష్‌దకుమార్ కార్యకర్తలకు చదివి వినిపించారు. అనంతరం పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యకర్తలు చీపురు పట్టి పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కుడికాల శ్రీధర్, పిచ్చిరెడ్డి జలేందర్, ప్రతాప్‌రెడ్డి, వీరస్వామి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార నిర్వహణ విద్య సమస్యలు - సవాళ్లు

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ దూర, ఆన్‌లైన్ విద్యకేంద్రంలో పాలకమండలి సభ్యులు అర్థశాస్త్ర విభాగాధిపతి ఎస్‌డిఎల్‌సి ఈ సంచాలకులు ఆచార్య సురేష్ లాల్ అధ్యక్షతన ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాపార నిర్వహణ విద్య మస్యలు - సవాళ్లు" పై గెస్ట్ లెక్చర్‌ను నిర్వహించారు. ఈ గెస్ట్ లెక్చర్‌కు సౌత్ ఆఫ్రికాకు చెందిన దర్బన్ యూనివర్సిటీ ఆచార్యులు ఆచార్య రవీందర్ రేన అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ నేటి డైనమిక్ వ్యాపార వాతావరణంలో, నిర్వహణ విద్య అనుకూలత, సాంకేతిక ఏకీకరణ, ప్రపంచ ధోరణి నైతిక, స్థిరమైన పద్ధతులను నొక్కి చెబుతుంది.



సంక్లిష్ట సవాళ్లను అధిగమించగల చురుకైన, సామాజికంగా బాధ్యతాయుతమైన నాయకులను తయారు చేయడం దీని లక్ష్యం. కొత్త సాంకేతికతల ఏకీకరణ, సాఫ్ట్ స్కిల్స్‌పై దృష్టి పెట్టడం, సాంప్రదాయ మార్కెటింగ్, ఫైనాన్స్, మానవ వనరులకు మించిన క్రియాత్మక రంగాలపై విస్తృత అవగాహన వంటివి కొత్త ధోరణులలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వీణ, సుమలత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం పై అవగాహన పెంపుకోవాలి !

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :*

భారత రాజ్యాంగంలో పేర్కొన్న అంశాలకు ప్రతి ఒక్కరికి అవగాహన పెంపొందించుకోవాలని వరంగల్ ఎన్ఐటి ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్ అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం సామాజిక న్యాయం అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో ఆనంద్ కిషోర్ మాట్లాడుతూ రాజ్యాంగం భారత ప్రజలకు రక్షణ కౌశంగా ఉపయోగపడుతుందని రాజ్యాంగం ద్వారానే ప్రతి వ్యక్తికి హక్కులు కల్పించబడ్డాయని రాజ్యాంగములో పేర్కొన్న ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. సమాజంలో నెలకొన్న ఆసమానతలు రాజ్యాంగం ద్వారానే పరిష్కరించబడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి కృష్ణారావు, శ్రీనివాసరావు, సదాశివ్ గిరి ప్రసాద్ వెంకటేశ్వర్లు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.







## అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారం పై అవగాహన

*గూడూరు, ఏప్రిల్ 12, ప్రభాతవా*

పోషణ పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా గూడూరులోని ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషకాహారం పై



అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రం పరిధిలోని లబ్ధిదారులందరినీ సమావేశపరిచిన అంగన్వాడీ టీచర్ రామక్క పోషకాహారం యొక్క ప్రాధాన్యత గురించి వివరించారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు తప్పనిసరిగా పోషకాహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీకి చెందిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం కలగకుండా సరఫరా చేయాలి : చీఫ్ ఇంజనీర్ రాజు

*కొత్తగూడ ఏప్రిల్ 12 ప్రభాతవార్త*

ఏజెన్సీలోని గంగారం కొత్తగూడ మండలాలకు విద్యుత్ అంతరాయం కలగకుండా జాగ్రత్తలు పాటిస్తూ విద్యుత్ సరఫరా చేయాలని ఎన్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ ఆపరేషన్, వరంగల్ రాజు చౌహాన్ అధికారులకు సూచించారు. శనివారం మండలంలోని 33కేవీ కొత్తగూడ ఫీడర్ నీ తనిఖీ చేసి ఓల్టేజ్ హెచ్చుతగ్గుల గురించి తెలుసుకొని అలాగే రానున్న కాలంలో విద్యుత్ ప్రాబ్లమ్స్ లేకుండా ఉండడానికి కొత్తగూడ ఏఈ మరియు గూడూరు ఏడీఈకి తగు సూచనలు తెలిపారు.వోల్టేజ్ ప్రాబ్లమ్స్ లేకుండా రైతులకు విద్యుత్తు సరఫరా అందించాలని ఆదేశించారు .అలాగే మండలంలోని గుంజేడు గ్రామాన్ని సందర్శించి ముసలమ్మ తల్లిని దర్శించుకొని గుంజేడు గ్రామంలో ఓల్టేజ్ హెచ్చు తగ్గుల గురించి తెలుసుకున్నారు. అలాగే అశోక్ నగర్,గుండం మరియు మొండ్రాయిగూడెం గ్రామాలను సందర్శించి ఓల్టేజ్ హెచ్చు తగ్గుల గురించి తెలుసుకొని ప్రజలకు విద్యుత్ సరఫరా అందించాలని కోరారు . రైతులందరూ విద్యుత్ మోటార్లకు తప్పనిసరిగా కెపాసిటర్లు బిగించుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఆటో స్టార్టర్లు తొలగించాలని సూచించారు. కొత్తగూడ సెక్షన్ లో పనిచేస్తున్న ఇంజనీర్లకు మరియు విద్యుత్తు సిబ్బందికి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ వేసవిలో వినియోగదారులకు హెచ్ తగ్గు లేకుండా విద్యుత్ సరఫరా అందించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని , ఎటువంటి అంతరాయాలు ఉండవని స్పష్టం చేశారు. ఆయన వెంట డిఈ ఆపరేషన్ మహబూబాబాద్ పి విజయ్, ఏ డి ఈ కవిత, ఏఈ సురేష్ మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



# పేదవారికి సన్న బియ్యం అందించడం ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ**

**రేషన్ కార్డు లబ్ధిదారుని ఇంటికి స్వయంగా వెళ్లి సహపంక్తి భోజనం చేసిన మంత్రి**

**సంతోషాన్ని వ్యక్తం చేసిన దేశాయిపేట కాలనీవాసులు**

**రేషన్ డీలర్ లు ప్రభుత్వ లక్ష్యాన్ని విస్మరిస్తే కఠిన చర్యలు**



*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ పునరుద్ఘటించారు.వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధి 12వ డివిజన్ దేశాయిపేట కు చెందిన పూర్ణచందర్ ఆహ్వానం మేరకు వారి స్వగృహంలో మంత్రి సన్నబియ్యం తో వండిన ఆహారాన్ని వారి కుటుంబ సభ్యులు, జిల్లా కలెక్టర్ బల్దియా కమిషనర్ తో కలిసి సహా పంక్తి భోజనం చేసిన మంత్రి, కుటుంబం లోని మహిళలకు చీరలను బహుమతిగా అందించి ధన్యవాదాలు తెలిపారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ దారిద్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ సన్నబియ్యం అందించిన ఘనత కేవలం ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, పేద ప్రజలకు సన్న బియ్యం అందించాలని ముఖ్యమంత్రి గారి కళ అని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మేనిఫెస్టోలో సూచించిన విధం గా ఇచ్చిన మాటకు కట్టుబడి వరికి రూ .500 బోనస్ అందించడం జరిగిందని, ఇటీవల కాలంలో రైతులు పెద్ద ఎత్తున వరి పంటను సాగు చేసి అధిక దిగుబడులను సాధించి మైలురాయిని చేరుకున్నారని గత ప్రభుత్వాలకు భిన్నంగా రైతులు పండించిన సన్న బియ్యాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నామని, అంతేకాకుండా ప్రతి కుటుంబంలోని ఒక్కరికి 6 కిలోల సన్నబియ్యం ఇవ్వాలని సంకల్పించి అన్ని నియోజకవర్గాలలో ఇట్టి కార్యక్రమాన్ని అమలు చేస్తూ ముఖ్యమంత్రి ఆదేశం మేరకు సంబంధిత నియోజక వర్గాల్లో శాసనసభ్యులు మంత్రులు లబ్ధిదారుల గృహాల్లో వారితో కలసి సన్న బియ్యంతో భోజనం చేయడం జరుగుతుందని అన్నారు. దేశాయ్ పేటలో పూర్ణచందర్ గృహంలో వారి కుటుంబసభ్యులు చక్కని రుచికరమైన భోజనాన్ని ఆత్మీయం గా అందించారని వారి కుటుంబ సభ్యులతో కలిసి సహా పంక్తి భోజనం చేయడం సంతోషం గా ఉందని వారు అందించిన ఆతిథ్యాన్ని మరచిపోలేనని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజాప్రభుత్వం అధికారంలో ఉన్నంతవరకు సన్న బియ్యం పంపిణీ కొనసాగుతుందని, సన్న బియ్యం పంపిణీ దేశ చరిత్రలో వెలిగిపోతుందని తెలిపారు. ప్రజలను ఆదుకుంటూ సన్న బియ్యం, గృహ జ్యోతి, మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం ,500 గ్యాస్ సిలిండర్ లాంటి పథకాల ద్వారా ఒక్కో రేషన్ కార్డ్ లబ్ధిదారులకు నెలకు రూ.2,500 ఆదా జరుగుతుందని తెలిపారు.రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలురేషన్ డీలర్లు ఏలాంటి అక్రమాలకు పాల్పడినా బియ్యాన్ని కల్తీ చేసినా ప్రభుత్వం క్షమించదని, కలెక్టర్, రెవిన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తారని, అక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి కార్పొరేటర్ లు కావేటి కవిత బస్వరాజు కుమార స్వామి చింతాకుల అనిల్ కుమార్ ఆర్ డి ఓ సత్యపాల్ రెడ్డి తహసీల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ ప్రెస్ క్లబ్‌గా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్

**సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ వీ రమణ చేతుల మీదుగా అవార్డు అందుకున్న క్లబ్ అద్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య**



"గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్" ఎంపిక కావటం



*హన్మకొండ బ్యూరో.ఏప్రిల్ 8.ప్రభాత వార్త*

తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్టులకు ఉగాది పురస్కారాల ప్రధానోత్సవం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధిగా పాల్గొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకటరమణ(ఎన్ వీ రమణ) గారి చేతుల మీదుగా ఉత్తమ ప్రెస్ క్లబ్ అవార్డు అందుకోవటం జరిగింది.తెలంగాణ రాష్ట్రం నుండి ఉత్తమ ప్రెస్ క్లబ్ గా ఎన్నికైన ఏకైక క్లబ్ గౌరవ సభ్యులకు దక్కిన గౌరవమని ఈ సందర్భంగా ఉత్తమ ప్రెస్ క్లబ్ అవార్డు అందుకున్న క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారం సదయ్యలు అన్నారు. ఈ అవార్డు క్రమశిక్షణ కలిగిన కార్యవర్గం నిర్వహిస్తున్న అత్యుత్తమ క్లబ్ నిర్వహణకు దక్కిన గౌరవమని చెప్పారు. అవార్డు తమ బాధ్యతను మరింత పెంచిందని మీడియా అకాడమీ ఛైర్మెన్ కే శ్రీనివాసరెడ్డి, యూనియన్ నేతల సూచనలు, సీనియర్ పాత్రికేయుల సూచనలతో ముందుకు వెళ్తున్నామని ప్రకటించారు. అవార్డుకు ఎంపిక చేసి, జస్టిస్ ఎన్ వీ రమణ గారి చేతుల మీదుగా అందించిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం బాధ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఇచ్చిన హామీలను విడతల వారిగా అమలు చేస్తున్నాం

**రూ. 33 కోట్ల రోడ్ల పనులకు శంకుస్థాపన**

**పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

*ములుగు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :*




ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు తాను ములుగు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను విడతల వారీగా అమలు చేస్తున్నామని, రాష్ట్రంలోని పేద ప్రజల అభిప్రాయం మేరకే ప్రజా ప్రభుత్వం పలు పథకాలనుప్రవేశపెడుతున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలిసి మండలంలోని జంగాలపల్లి గ్రామం నుండి జగ్గన్న గూడెం గ్రామం వరకు 33 కోట్ల రూపాయలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా రాయిని గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అనేక సంవత్సరాలుగా లోతట్టు ఏజెన్సీ గ్రామాల ప్రజలు రోడ్డు సౌకర్యం కల్పించాలని పాలకులకు మొరపెట్టుకున్నప్పటికీ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, గ్రామాలలో రోడ్లు పనులే కాకుండా జంగాలపల్లి గ్రామం నుండి జగ్గనగూడెం గ్రామం వరకు చేపట్టిన ప్రధాన రోడ్డు పనులు చివరి దశలో ఉన్నాయని అన్నారు. జగ్గన్నగూడెం గ్రామం వద్ద గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లో లోవల్ బ్రిడ్జి నిర్మించింది అని అయినప్పటికీ ఏజెన్సీ గ్రామాల ప్రజల ఇబ్బందులను గుర్తించి ఐదు కోట్ల రూపాయలతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఏజెన్సీ గ్రామాల ప్రజలు రెండు పంటలు పండించుకోవడానికి కాల్వల ద్వారా గోదావరి జలాలను తరలించడం జరుగుతుందని, లక్నవరం సరస్సులో నిత్యం నీరు నిల్వ ఉండే విధంగా స్టోరీ చేయడం జరుగుతుందని వివరించారు. ఏజెన్సీ గ్రామాలలోని ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వారం లోగా చేపట్టడం జరుగుతుందని, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వెనుకబడిన ప్రజల కలలు నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు పోతున్నానని, రానున్న రోజులలో ములుగు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ములుగు ఎమ్మార్వో విజయ భాస్కర్, పంచాయతీరాజ్ ఇ, ఇ, అజయ్ కుమార్, ఆయా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

*భూపాలపల్లి, ఎప్రిల్12, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్‌కు నూతన కమిటీ ఎన్నికైంది. ఎన్నికల్లో 71 మంది అడ్వకేట్‌లుండగా ఎన్నికల్లో 70 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణంలో జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అద్యక్షులుగా వలబోజు శ్రీనివాసచారి ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా శ్రావన్‌కుమార్, ఉపాధ్యక్షులుగా బల్ల మహేందర్, జాయింట్ సెక్రటరీగా సంఘం రవీందర్, మహిళా సెక్రటరీగా జి ప్రియాంక, లైబ్రరీ సెక్రటరీగా కే అక్షయ, ట్రెజరర్‌గా ఎం రాజ్‌కుమార్, స్పోర్ట్స్ సెక్రటరీగా శివకుమార్, సీనియర్ ఈసి మెంబర్‌గా కే కవిత, బి రమేష్



నాయక్, రేగుల రాఖేష్, ప్రశాంత్, వి రవీందర్, కే సుధారాణి ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికైన అధ్యక్షులు వలబోజు శ్రీనివాసచారి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి ఓటు వేసి గెలిపించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల హక్కుల సాధన కోసం పనిచేస్తానని హామీ ఇచ్చారు.

# హక్కులు తెలిస్తేనే ప్రశ్నించే తత్వం వస్తుంది

**రాజ్యాంగంపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు**

**..రాజ్యాంగంలో ఏముందో తెలియకపోవడం బాధాకరం**

**మనువాద సిద్ధాంతాలను అమలు చేస్తున్న బీజేపీ**

**అబద్దాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ**

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



*కాటారం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*

డ్టాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రజలకు తెలిస్తేనే ప్రశ్నించే తత్వం వస్తుందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బహుజన సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ స్థూపాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ప్రజల్లో చైతన్యం, హక్కుల గురించి అవగాహణ లేకుంటే ధైర్యం ఉండదన్నారు. ఈ క్రమంలోనే రాజ్యాంగంలోని



విషయాలు ప్రజలకు తెలిస్తే మనల్ని ప్రశ్నిస్తారనే కుట్రలు దాగి ఉన్నాయన్నారు. రాజ్యాంగ నిర్మాణం జరిగి 75ఏండ్లు గడుస్తున్న రాజ్యాంగం కోసం ప్రజల్లోకి తీసుకెళ్లే పరిస్థితులు రావడం బాధాకరమన్నారు. అయితే ఇన్నేండ్లుగా పరిపాలన చేస్తున్న ప్రభుత్వాలకు రాజ్యాంగంపై చిత్తశుద్ధి లేదని, అసెంబ్లీ, పార్లమెంట్‌లో రాజ్యాంగం గురించి మాట్లాడటం, అవసరమైతే అర్టికల్ గురించి చెప్పడం తప్ప ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఆలోచన చేయలేదన్నారు. ప్రజలకు రాజ్యాంగం గురించి తెలియజేయాలనే తపనతోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. అయితే విద్యార్ధి దశలోనే రాజ్యాంగంపై అవగాహణ కల్పించాలనే ఆలోచన ప్రభుత్వాలు ఎందుకు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ క్రమంలో పాఠ్యాంశాల్లో రాజ్యాంగాన్ని చేర్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకవైపు పాలకులు రాజ్యాంగం పరిరక్షి ంచాలని మాట్లాడుతూనే మరోవైపు రాజ్యాంగంపై ప్రమాణాలు చేసి అసెంబ్లీ, పార్లమెంట్, లోక్‌సభల్లో రాజ్యాంగానికి వ్యతిరేకంగా నిరసనలు చేయడం మాట్లడటం జరుగుతుందన్నారు. బీజేపీ నేత అమిత్‌షా పార్లమెంట్‌లో అంబేద్కర్ గురించి అవమానకరంగా మాట్లాడారని, ఇంతకంటే దురదృష్టకరం ఏముంటుందన్నారు. దేశంలోని ప్రజలకు సమాన హక్కులు కల్పించాలని, సమానంగా జీవించాలని రాజ్యాంగంలో పొందుపర్చి ఉందన్నారు. అయితే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అగ్రవర్ణాలకు మనువాద సిద్దంతాలను నూటికి నూరు శాతం అమలు చేస్తూ ఒక్క మతం కోసమే పని చేస్తుందన్నారు. కేవలం హిందుత్వాని ఎలా పెంచాలనే ఆలోచన తప్ప విద్యావకాశాలు, వ్యవసాయ రంగాలను ఎలా కాపాడాలనే ఆలోచన చేస్తలేదని ఆయన విమర్శించారు. ఆర్థికంగా విద్యాపరంగా పేదరిక రంగాల్లో 50అంశాల్లో మనం వెనుకబడిపోయామని, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఈ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. అనేక ఏండ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం అనేక అబద్దాలు ఆడుతుందన్నారు. ఆనాడు గరీబ్ హటావ్ అనే నినాదంతో అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పాలనలో పేదరికం పోయిందా అని ఆయన ప్రశ్నించారు. ఈనాడు రాష్ట్రంలో సైతం అనేక అబద్దాలు, మాయమాటలతో అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజలను నట్టేల ముంచిందన్నారు. ప్రజలకు ఇచ్చిన ఒక్క వాగ్దానం కూడా పూర్తిగా అమలు చేయలేదని, ఈ ప్రభుత్వం మూలంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయిందని ఆయన అన్నారు. అంబేద్కర్ వారసులు రాజ్యాంగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేలా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

రాజ్యాంగాన్ని అవమానపర్చింది రెండు పార్టీలే...మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

రాజ్యాంగానికి తూట్లు పొడిచింది కాంగ్రెస్ పార్టీ అయితే అవమానపర్చింది బీజేపీ అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శనివారం కాటారం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ స్థూపాన్ని ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆనాడు అవమానపర్చిన రెండు పార్టీలు ఈనాడు రాజ్యాంగం బుక్కు పట్టుకోకుండా అంబేద్కర్ పేరు ఎత్తకుండా ఉండలేకపోతున్నారని అన్నారు. ఈనాడు బీజేపీ పార్టీ అంబేద్కర్ జయంతి అభియాన్ అనే కార్యక్రమాన్ని చేపట్టితే సంవిధాన్ బచావ్ అంటూ రాహుల్ గాంధీ యాత్రను చేపట్టారని ఆయన తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ఆనాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలో ఏముందో తెలుసుకోకపోతే చరిత్ర సృష్టించలేమని అన్నారు. 1950లో అమలులోకి వచ్చిన రాజ్యాంగం గురించి తెలియకుండా చేసింది కాంగ్రెస్ పార్టీ అని, అంబేద్కర్‌ను అడుగడుగునా అవమానపర్చింది కూడా ఆ పార్టీనేనని అన్నారు. అదే పార్టీ ఈనాడు రాజ్యాంగం బుక్కు పట్టుకుని తిరుగుతాండ్లని ఎద్దేవా చేశారు. ఆనాడు అంబేద్కర్ అణగారిన వర్గాల గురించి ఆలోచన చేసి రాజ్యాంగం రాసి ఉండకపోతే ఈనాడు అగ్రవర్ణాలు, భూస్వాముల ముందు చెప్పులు చేతపట్టుకుని నడిచేవాళ్లమని ఆయన అన్నారు. రాజ్యాంగంలో అన్ని వర్గాలకు సమాన హక్కులు ఉండాలని ఉందని, అయితే ప్రస్తుతం మనం సమాన హక్కులు పొంది బతుకుతున్నామా, అంటరానితనం నిర్మూలన జరిగిందా అని ఆయన ప్రశ్నించారు. మన కోసం రాజ్యాంగంలో పొందుపర్చిన ఒక్క అంశాన్ని మనం అనుభవించలేదని అన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తే ఆర్టికల్ 19 బావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తున్నారని, ఈ రాష్ట్రంలో ముఖ్యంగా మంథని నియోజకవర్గంలో జరుగుతోందన్నారు. ఆనాడు మంథని ఎమ్మెల్యే పోలీసులను వాడుకుంటాడ్లని ఆరోపణలు చేశారని, కానీ ఈనాడు పోలీసులే పని చేస్తున్నారు తప్ప నాయకులు పని చేయడం లేదన్నారు. మోసం చేసినోళ్లే మళ్లీ మోసం చేయాలని రాజ్యాంగం పట్టుకుని తిరుగుతాండ్లని, రాష్ట్రానికి వచ్చిన రాహుల్ గాంధీ తాము ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో మహిళలకు రూ.2500 నగదును అకౌంట్‌లో జమ చేశామని చెప్పారని, కానీ ఏ ఆడబిడ్డ ఖాతాలో రూపాయి జమకాలేదన్నారు. అంటే తాము ఏది చెప్పితే అది ప్రజలు నమ్ముతారని, తాము చెప్పేది అర్థం కాదనే ఆలోచన వారిలో ఉందన్నారు. రాహుల్ గాంధీ పిలుపునిచ్చిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో ఎక్కడా మంథని ఎమ్మెల్యే కనబడటం లేదని, అభిమానులు ఇచ్చిన అంబేద్కర్ చిత్రపటాన్ని బలవంతంగా పట్టుకుంటున్నారని ఆయన అన్నారు. 40ఏండ్లు ఒక్క కుటుంబానికి అధికారం ఇచ్చిన ప్రజలకు ఏం చేశామనే ఆలోచన చేయడం లేదని, ఏం చేసిండ్లో ఎమ్మెల్యే చెప్పడం లేదని ఆయన అన్నారు. అట్టడుగు వర్గాల్లో ఆలోచన, చైతన్యం తీసుకువచ్చేందుకే తమ ప్రయత్నాలు చేస్తున్నామని, ఏదైనా సాధించాలనే తపన, ఆలోచన లేకపోతే ఈ జన్మ వృధా అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ఈ క్రమంలోనే అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణలు, రాజ్యాంగ స్థూపాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. మహనీయుల మాసం సందర్బంగా దీక్ష చేపట్టిన ప్రతి ఒక్కరు గడపగడపకు వెళ్లి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే బాధ్యత తీసుకోవాలన్నారు. భవిష్యత్ తరాల కోసమే తమ ఆలోచన ఉంటుందని, మహనీయుల చరిత్రను చాటి చెప్పి చైతన్యం తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ శ్రీహర్షిణిరాకేష్, టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు



కేదారి గీత, శ్రీ లక్షీ ్మ చౌదరి, రత్న సౌజన్య రెడ్డి, రేగుల గూడెం మాజీ ఎంపీటీసీలు తోట జనార్దన్,బండం రాజమణి, కాటారం మండల ఇన్చార్జి జోడు శ్రీనివాస్, కాటారం మండల యూత్ అధ్యక్షులు రామిల్ల కిరణ్, జక్కు శ్రవణ్, పలిమెల మండలం అధ్యక్షులు జవ్వాజి తిరుపతి, మహాముత్తారం మాజీ జెడ్పిటిసి మందల రాజిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏస్ఎఫ్ఐ 5వ మహాసభలను విజయవంతం చేయండి

( పరకాల ప్రభాత వార్త)

జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ అన్నారు. శనివారం పరకాల పట్టణంలోని ప్రభుత్వజూనియర్ కళాశాలలో రాష్ట్ర మహాసభల పోస్టర్స్ విద్యార్థుల



చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర మహాసభలు ఈనెల 25, 26, 27, తేదీల్లో ఖమ్మం జిల్లాలో జరుగనున్నాయని తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ మహాసభల్లో చర్చలు జరిపి భవిష్యత్తు పోరాటాలను రూపొందిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను ఎనిమిది వేల కోట్లకు పైగా పెండింగ్ లో పెట్టిందని వెంటనే వాటిని విడు దల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ , పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, ఎస్ఎఫ్ఐ నాయకులు బన్నీ ,అజయ్, కుమార్, ప్రణయ్ ,విజయ్, బంటి పాల్గొన్నారు.

## ఘనంగా వీరహనుమాన్ శోభ యాత్ర

### బైక్ ర్యాలీ లో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి,

### వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

శనివారం విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ మహానగర్ వీర హనుమాన్ విజయాత్ర బైక్ ర్యాలీలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, బిజెపి వరంగల్ జిల్లా



అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొన్నారు. ఈ విజయయాత్ర మహా బైక్ ర్యాలీ కార్యక్రమానికి చాముండేశ్వరి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ కృష్ణా చాముండేశ్వరి మహర్షి గారు పాల్గొని ప్రారంభించారు.హిందువులందరూ సంఘటితమై అఖండ భారతవని భూమి కోసం, సనాతన ధర్మం కోసం, హిందూ ధర్మం కోసం, దేశ ధర్మం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ శ్రేణులతో పాటు బిజెపి నాయకులు అలాగే పెద్ద ఎత్తున బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయస్థాయిలో పారమిత విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఫౌండేషన్ (ఐ.ఓ.ఎఫ్) ఢిల్లీ వారు వివిధ సబ్జెక్టులకు నిర్వహించిన ఒలింపియాడ్ పోటీలలో కొత్తపల్లి మండలం పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ ర్యాంకులను సాధించారు. అందులో భాగంగా 9వ తరగతికి చెందిన శక్తికిరణ్ శెట్టి జనరల్ నాలెడ్జ్ సబ్జెక్ట్ లో అంతర్జాతీయ స్థాయిలో 2 వ ర్యాంకు,9వ తరగతికి చెందిన అర్హాన్ లతీఫ్ , గణితం సబ్జెక్ట్ లో అంతర్జాతీయ స్థాయిలో 3వ ర్యాంకు సాధించి ఆలిండియా సౌత్ జోన్ టాపర్లు గా నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ తెలిపారు. వారితో పాటు 33 మంది విద్యార్థులు వివిధ సబ్జెక్ట్ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో మెరిట్ సర్టిఫికేట్స్ సాధించారు.

## ధామేరలో పోషణ పక్షం

### పౌష్టిక ఆహారంతో నే సంపూర్ణ ఆరోగ్యం......

### అంగన్వాడి టీచర్ సాతురి.ప్రేమల.

ప్రభాత వార్త ఎల్కతుర్తి

పోషణపక్షం. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా పిల్లలకు బాలింతలకు పిల్లల తల్లులకు గర్భిణీలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారుపిల్లలను ప్రతిరోజు అంగన్వాడి సెంటర్ కు పంపించాలని సెంటర్లో ఏర్పాటుచేసిన పోషకాహారం ను తింటేనే ఎదుగుదల తో పాటు



సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని అన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోషణ పక్షం పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ధామేరా. (ఐదవ) సెంటర్ అంగన్వాడి టీచర్లు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు సాతురి. ప్రేమలత ఈ సందర్భంగా విలేకర్ల సమావేశములో అన్నారు వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా వి హెచ్ ఎస్ ఎన్ డి (ఇమీనైజేషన్) నీ ఐదవ సెంటర్లో కార్యక్రమాన్ని నిర్వహించి తల్లులకు. బాలింతలకు పౌష్టికాహారం గురించి తెలియజేశారు అలాగే చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి తెలియజేసి వారి యొక్క ఆవశ్యకత గురించి తెలియపరి చారు తల్లిపాలు ప్రాముఖ్యత 6 నెలలు దాటిన పిల్లలు పోషకాహారం తీసుకోవాల్సి జాగ్రత్తలపై పోషణ పక్షం చిత్రపటం వేసి బాలింతలకు పిల్ల తల్లులకు గర్భిణీ స్త్రీలకు అవగాహన కార్యక్రమం చేపట్టామని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ప్రేమలత త్రివేణి శ్యామల తో పాటు ఆయాలు లలిత ఏఎన్ఎం సుజాత . వసంత ఆశా కార్యకర్తలు. నర్మద కవిత . శ్రీలత నీరజ గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు పాల్గొన్నారు..

## రాజ్యాంగ పరిరక్షణకే కాంగ్రెస్

భీమదేవరపల్లి ఏప్రిల్ 12 ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ పరిరక్షణ కి కాంగ్రెస్ పోరాడుతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం రోజున మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు మాచర్ల సదానందం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జై భీమ్ జై బాబు జై సంవిధాన్ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మండల ఇంచార్జ్ కొలిపాక సతీష్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొలుగురి రాజు రాజుమాట్లాడుతూ అంబేద్కర్, మహాత్మా గాంధీ ఆశయాలను కాంగ్రెస్ కొనసాగిస్తుందని అన్నారు., స్వతంత్ర పోరాటంలో కీలకపాత్ర, 60 సంవత్సరాల పోరాట తెలంగాణ ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఆలోచిస్తుందని మహిళలకు ఆర్టీసీ ద్వారా ఉచిత రవాణా, పేదలకు సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, 10 సంవత్సరాలుగా వేచి చూస్తున్నా పేదలకు రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇల్లు, సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలియజేశారు. ప్రతి పేదవాడికి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను అందజేస్తుందని హామీ ఇచ్చారు. గ్రామాల్లోని సమస్యలను సీనియర్ కాంగ్రెస్ నాయకులకు తెలుపాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అశోక్ ముఖర్జీ, మాజీ వైస్ ఎంపీపీ ఏఫ్రా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య, ఊస కోయిల ప్రకాష్, ఆదరి రవీందర్, మీసం మహేష్, దస్తరి కిషోర్, పోగుల శ్రీకాంత్, కాలేరు శ్రావణ్, డబ్బా శంకర్, తాళ్లపల్లి సదానందం, డాక్టర్ ఎదలాపురం తిరుపతి, తదితర మహిళా కాంగ్రెస్ నాయకులు స్రవంతి, స్వరూప, అన్నపూర్ణ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## నేత్రపర్వంగా వీరహనుమాన్ శోభాయాత్ర

### వైభవంగా హనుమాన్ జయంతి

### పరకాలలో మార్మోగిన నామస్మరణ

### తరలివచ్చిన హనుమాన్ భక్తులు

పరకాల ఏప్రిల్ 12 (ప్రభాత వార్త)

జై భజరంగ్, జై.. హనుమాన్.. నినాదాలతో పరకాల పట్టణం మార్మోగింది. శనివారం పట్టణంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. దక్షి ణ ముఖ అంజనేయ స్వామి ఆలయం,భక్తాంజనేయ స్వామి దేవాలయంలో పాటు ఇతర ఆంజనేయ స్వామి దే వాలయాల్లోని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అదేవిధంగా హనుమాన్ జయంతి సందర్భంగా భజరంగ్ దళ్, విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో చేపట్టిన వీర హనుమాన్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది.పట్టణంలోని శ్రీ భవానీ కుంకుమేశ్వర దేవాలయం వద్ద పూజలు నిర్వహించి విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షుడు పల్నాటి సతీష్ ఈ శోభాయాత్రను ప్రారంభించారు. భారీ సంఖ్యలో తరలి వచ్చిన భక్తులతో, దీక్ష మాలను చేపట్టిన హనుమాన్ దీక్ష పరులతో, నిలువెత్తు హనుమాన్ జెండాలతో నిర్వహించిన ప్రదర్శన ఉత్సాహంగా సాగింది. ప్రత్యేక వాహనంపై జై హనుమాన్, హనుమంతుని గధా, నిలువెత్తు హనుమంతుని విగ్రహ కటౌటు, నృత్యాలు, భజనలు, కీర్తనలు, కోలాటాలు,మిరమిట్లు గొలుపే రంగురంగుల లైట్లు, డీజే పాటలు శోభాయాత్రలో ఆకట్టుకున్నాయి. యువకులతో పాటు మహిళలు జై హనుమాన్, జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పల్నాటి సతీష్ మాట్లాడుతూ.. ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అయోధ్య శ్రీరాముడి ఆశీస్సులతో భవిష్యత్తులో తెలంగాణలో రామరాజ్య స్థాపన జరగాలని అంజన్న స్వామిని వేడుకుంటున్నట్లు తెలిపారు. అంజన్న నామస్మరణతో యువకుల నృత్యాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు, ఆయా పార్టీల నేతలు,హనుమాన్ భక్తులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## రాజీవ్ వికాస్ దరఖాస్తు గడువు పెంచాలి.

### బి.ఎస్.ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్.

శాయంపేట, ఏప్రిల్ 12, (ప్రభాతవార్త)

రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తు గడువు ముగుస్తున్న తరుణంలో ఆన్లైన్ సర్వర్ డౌన్ కావడం వలన ప్రజలు ఆన్లైన్ సెంటర్ల చుట్టూ తిరుగుతున్నారని, అధికారులు తక్షణమే దరఖాస్తు గడువు పెంచాలని



బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ నిరుపేద యువకుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం కింద దరఖాస్తు చేసేందుకు ఆన్లైన్ సెంటర్ల చుట్టూ ప్రదక్షి ణలు చేయాల్సి వస్తుందన్నారు. సాంకేతిక లోపం కారణంగా దరఖాస్తులు ఆన్లైన్ కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలు దరఖాస్తు చేసుకునేందుకు ఆన్లైన్ సెంటర్లకు వస్తున్నారని సాంకేతిక లోపం సంబంధించి సమస్యకు పరిష్కారం చూపాలని సాంకేతిక కారణాలతో ఇబ్బందులు పడుతున్న యువకులకు రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తు గడువు పెంచి దరఖాస్తులను స్వీకరించాలని కోరారు.

## రామప్ప అభివృద్ధి పనులకు 300 కోట్లు కేంద్రం కేటాయించింది

### డాక్టర్ అజ్మీర సీతారాం నాయక్

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప): మండలంలో పాలంపేట గ్రామంలో గావ్ ఛలో అభియాన్‌బస్తీ ఛలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా బూతు అధ్యక్షుడు నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బూత్ పదాధికారులకు నరేంద్ర మోడీ ఇస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రామప్ప దేవాలయాన్ని సందర్శించి ఆలయ పరిసర ప్రాంతాలలో



పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అజ్మీర సీతారాం నాయక్ మాట్లాడుతూ.. రామప్ప దేవాలయంలో యునెస్కో గుర్తించడానికి అనేక సార్లు పార్లమెంట్ సభలో మాట్లాడడం జరిగిందని అన్నారు, మోడీతో కలిసి చాలా సార్లు ప్రఖ్యాతి గాంచిన రామప్ప దేవాలయం చారిత్రక గురించి విశ్లేషించడం జరిగిందని అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం మాట్లాడుతూ.. ప్రపంచంలో రామప్ప యునెస్కో లో చోటు దక్కడం తెలంగాణ అదృష్టంగా భావిస్తున్నామని, రామలింగేశ్వర స్వామి రామప్ప దేవాలయంలో బీజేపీ ఆధ్వర్యంలో గుడి ఆవరణ ప్రాంతాన్ని శుభ్రం చేయడం చాలా సంతోషకరమని, కేంద్రంలో నరేంద్ర మోడీ ధర్మాన్ని కాపాడడం కోసం దేవాలయాల అన్నింటిని సమాన రీతిలో నిధులు కేటాయించడం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం 300 కోట్లకు పైగా రామప్ప దేవాలయాన్ని అభివృద్ధి పనులకు కేటాయించిందని, రాబోయే రోజులలో రామప్ప దేవాలయం ఇంకా సుప్రసిద్ధిగా వెరిజిల్లుతుందని, రామప్ప దేవాలయం చుట్టూ చిరు వ్యాపారాలు నిరుద్యోగులుగా ఉన్నవాళ్లకి దీనితో ఉద్యోగ అవకాశాలు మెరుగుపరచడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ భూక్య జవహర్ లాల్, ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి, వెంకటాపూర్ మండల అధ్యక్షుడు మల్లేష్, సీనియర్ నాయకులు పత్తి నాగేశ్వరరావు, గంగుల రాజ్ కుమార్, రెడ్డి శ్రీను, బుర్ర మహేష్, సంతోష్, వీరస్వామి పాల్గొన్నారు.

## రాజీవ్ వికాస్ దరఖాస్తు గడువు పెంచాలి.

### బి.ఎస్.ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్.

శాయంపేట, ఏప్రిల్ 12, (ప్రభాతవార్త) రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తు గడువు ముగుస్తున్న తరుణంలో ఆన్లైన్ సర్వర్ డౌన్ కావడం వలన ప్రజలు ఆన్లైన్ సెంటర్ల చుట్టూ తిరుగుతున్నారని, అధికారులు తక్షణమే దరఖాస్తు గడువు పెంచాలని బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ నిరుపేద యువకుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం కింద దరఖాస్తు చేసేందుకు ఆన్లైన్ సెంటర్ల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తుందన్నారు. సాంకేతిక లోపం కారణంగా దరఖాస్తులు ఆన్లైన్ కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలు దరఖాస్తు చేసుకునేందుకు ఆన్లైన్ సెంటర్లకు వస్తున్నారని సాంకేతిక లోపం సంబంధించి సమస్యకు పరిష్కారం చూపాలని సాంకేతిక కారణాలతో ఇబ్బందులు పడుతున్న యువకులకు రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తు గడువు పెంచి దరఖాస్తులను స్వీకరించాలని కోరారు.




## రైతు ప్రభుత్వం లో ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్లలో ధాన్యాన్ని విక్రయించి 500 బోనస్ పొందాలి

రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 12 గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారి ఆదేశాల మేరకుఈరోజు రాయపర్తి మండలం జేతురాం తండా గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పర్చిన ప్రభుత్వ యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డిమరియు రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి అనంతరం రాయపర్తి మండల కేంద్రంలోని తెలుగు భారతి (ఐకెపి) ఆధ్వర్యంలో ఏర్పర్చిన ప్రభుత్వ వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక రైతులు



అధికారులతో కలిసి ప్రారంభించి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డిమరియు రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఈ సందర్భంగా వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ, ఎంమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారి ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలునూ ప్రారంభిన్చవ అని తెలిపారు,రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని మద్దతు ధర పొందాలని తెలిపారు,సన్నవడ్లకు క్వింటా లుకు రూ.500 బోనస్ చెల్లిస్తామని, ఎవరూ ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు, ధాన్యంలో తరుగు పేరుతో కోతలు లేకుండా చివరి గింజవరకు ధాన్యం కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు, కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో రైతులకు డబ్బులు చెల్లించేలా చర్యలు చేప ట్టినట్లు తెలిపారు, బీఆర్ఎస్, బీజేపీ అసత్య ప్రచారాలు నమ్మవద్దని రైతులను కోరారు,ప్రభుత్వం ప్రకటించిన మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు చూసు కోవాలని తెలిపారు. రైతుకు అండగా ఉంటానని,ఏ చిన్న సమస్య తలెత్తినా ఫోన్ చేస్తే స్పందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, జెతురం తండా గ్రామ పార్టీ అధ్యక్షులు వీరు నాయక్, రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్,మండల ముఖ్య నాయకులు,ఐకెపి నిర్వాహకులు,స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉపసర్పంచ్ మరణం పార్టీకి తీరని లోటు

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప): మండల కేంద్రంలోని మాజీ ఉపసర్పంచ్ బొంతల రాజు మరణం బారాస పార్టీకి తీరని లోటని బారాస పార్టీ మండల లింగాల రమణారెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ గోవింద్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీకి పదవికి నమ్మిన బంటుగా పనిచేసి మండలకేంద్రం ప్రజల ఆదరాభిమానాలు పొంది చిన్న వయసులోనే రెండు నెలలు మృత్యువుతో పోరాడి శనివారం మరణ వార్త వినడంతో మండల కేంద్రంలోని ప్రజలు శోకసముద్రంలో మునిగిపోయారని మదనపడ్డారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని పార్థివదేహానికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేడబోయిన అశోక్, పిఎసిఎస్ చైర్మన్ కాసర్ల కుమార్, మాజీ ఎంపీటీసీ దగ్గు ప్రభాకర్ రావు, మాజీ సర్పంచ్ జ్ఞానేందర్, నరేడ్ల విజేందర్, సీనియర్ నాయకులు భద్రయ్య, మాజీ ఎంపిటిసి గాజుల శ్రీనివాస్, పిఏసిఎస్ డైరెక్టర్ కొప్పుల అనిల్, మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ జహీర్, నాయకులు సుధాకర్ రావు, దగ్గు సత్యం, కొప్పుల రవి, మహేందర్ రావు, వీరమల్లు పాల్గొన్నారు.



## మడిపల్లిలో గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త: జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో శనివారం భారతీయ జనతా పార్టీ జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి రామిడి సురేందర్ రెడ్డి



ఆధ్వర్యంలో బీజేపి నాయకులు గావ్ ఛలో బస్తీ ఛలో అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం 10 లక్షల కోట్ల రూపాయలు తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వము తెలంగాణకి ఇచ్చిన సహకారాన్ని ప్రజలకు వివరించడానికి అలాగే కేంద్ర ప్రభుత్వము చేస్తున్న సంక్షేమ పథకాలను కూడా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు నాగపూరి విక్రమ్, ఎగ్గేటి శ్రీధర్, బీజేపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో భక్తుల దాహార్తి తీర్చడం కోసం చలివేంద్రం ప్రారంభం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త: అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానంలో నిర్వహించే రథోత్సవాలు, నాగబెల్లి ఉత్సవాల కోసం జమ్మికుంట జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల పదో తరగతి 1983 - 84 బ్యాచ్ ఆధ్వర్యంలో భక్తుల దాహార్తి తీర్చడం కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జెడ్పీ మాజీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, దేవాలయ కమిటీ



చైర్మన్ ఇంగిలే రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీ మాజీ చైర్పర్సన్ కనుమల్ల విజయ, దేవాలయ కమిటీ చైర్మన్ రామారావులు మాట్లాడుతూ... 1983 - 84 10వ తరగతి జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల జమ్మికుంట బాల్యమిత్రులు కరోనా సమయం నుంచి సామాజిక సేవలో పాల్గొంటున్నారని, గత ఐదు సంవత్సరాలుగా ఇల్లందకుంట సీతారాముల బ్రహ్మోత్సవాలకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి భక్తులకు సేవలు చేయడం అభినందనీయమన్నారు. బాల్య మిత్రుల సేవా సమితి అధ్యక్షులు మొకిరాల సంపత్ రావు మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం పదవ తరగతి చదువుకున్న మిత్రులమంతా బాల్య మిత్రుల సేవాసమితి ఏర్పాటు చేసుకొని గత ఐదు సంవత్సరాలుగా సామాజిక సేవలో పాల్గొంటున్నామని, ఈ క్రమంలో ఇల్లందకుంట రామాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి సంవత్సరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి వేలాది భక్తులకు నీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో దేవస్థాన ఈవో కందుల సుధాకర్, ఆలయ కమిటీ డైరెక్టర్లు బాల్య మిత్రుల సేవాసమితి అధ్యక్షులు మొకిరాల సంపత్ రావు, ప్రధాన కార్యదర్శి మంద వెంకట్ రెడ్డి, కోశాధికారి డి. సంపత్, ఎదులాపురం నరేందర్, ఆర్. సంపత్ కుమార్, గుండా సురేందర్, మట్ట వాసుదేవరెడ్డి, వట్టేపల్లి ప్రకాష్, బత్తిని సాంబయ్య లతో పాటు బాల్యమితుల సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన డాటా ఎంట్రీ రెమ్యునరేషన్ ఇప్పించండి

చిగురుమామిడి, ప్రభాతవార్త ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వే విజయవంతం చేసినటువంటి ఎన్యుమరేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇచ్చే రెమ్యునరేషన్ మాత్రం ఇంత వరకు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారంటూ ఆపరేటర్లు శుక్రవారం రోజున ప్రభాతవార్తతో తెలుపుతూ ఆవేదన చెందుతున్నారు. గత నవంబర్, డిసెంబర్ నెల వరకే డాటా ఎంట్రీ పూర్తి చేసిన దాదాపు 200 పైబిలుకు మందికి రెమ్యునరేషన్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని తెలిసింది. ఎన్యుమరేట్లకు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇవ్వాల్సిన రెమ్యునరేషన్‌కు సంబంధించిన అన్ని వివరాలు జిల్లాకు చిగురుమామిడి మండల పరిషత్ నుండి ఇది వరకే పంపించినట్లు తెలిసింది. కానీ ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు వాటికి సంబంధించిన అమౌంట్ మంజూరు కాలేదని, మంజూరు అయిన వెంటనే వారికి అందజేస్తామని అంటున్నారు.